



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 01-02-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 125 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# నవభారత్ నిర్మాణమే లక్ష్యం



- ఈ దశాబ్దం భారత్‌కు ఎంతో కీలకం
- ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం చారిత్రాత్మకం
- సీఏఏ వల్ల ఎవరికి ఎలాంటి నష్టం కలగదు..
- హింస వల్ల దేశ ప్రతిష్ట దిగజారుతుంది
- విదేశీ పెట్టుబడుల సంఖ్య బాగా పెరిగింది..
- రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

న్యూఢిల్లీ : దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని, ఈ దశాబ్దం భారత్‌కు ఎంతో కీలకంగా మారనుందని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు.

బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శుక్రవారం పార్లమెంట్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కోవింద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నవభారత్ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం ద ృష్టిలో పెట్టుకొని కొత్త పథకాలు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ట్రిపుల్ తలాక్ వల్ల మైనార్టీ మహిళలకు న్యాయం జరిగిందని వెల్లడించారు.

ట్రాన్స్ జెండర్ హక్కులను కాపాడేం దుకు ప్రభుత్వం క ృషి చేస్తుందని వెల్లడించారు. వివాదాస్పద రామజన్మభూమిపై సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన అనంతరం దేశ ప్రజలు ఐక్యతగా వ్యవహరించడం హర్షణీయమని పేర్కొన్నారు. హింస వల్ల దేశ ప్రతిష్ట దిగజారుతుందని పేర్కొన్నారు.

### *ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం చారిత్రాత్మకం*

ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం చారిత్రాత్మకమని, ఈ నిర్ణయం వల్ల జమ్మూ, కశ్మీర్, లధక్ ప్రాంతాలు మరింత అభివ ృద్ధి చెందుతాయని, దేశంలో అమలయ్యే ప్రభుత్వ పథకాలన్నీ ఇప్పుడు కశ్మీర్‌కు కూడా వర్తిస్తున్నాయని వెల్లడించారు. సబ్‌కా సాత్.. సబ్‌కా వికాస్ నినాదంతో ప్రభుత్వం ముందుకెళుతుందని, అభివ ృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక ద ృష్టి సారించినట్లు వివరించారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం నిధులు తరువాయి 2లో..

## నిర్భయ దోషులకు
# ఉరి వాయిదా

- రాష్ట్రపతికి క్షమాభిక్ష వేడుకున్న వినయ్ శర్మ
- డెత్ వారెంట్‌పై స్టే
- జనవరి 22న ఉరి.. అమలు వాయిదా ..
- ఫిబ్రవరి 1న ఉరి.. అమలు వాయిదా ..



దిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నిర్భయ అత్యాచారం, హత్య ఘటనలో దోషులకు ఉరిశిక్ష అమలు మరోసారి వాయిదా పడింది. ఈ మేరకు పటియలా హౌస్ కోర్టు తీర్పు వెలువరించింది. తదుపరి ఆదేశాల ఇచ్చే వరకు నలుగురు దోషులకు ఉరిశిక్ష అమలు వాయిదా వేయాలని ఆదేశించింది .

గతంలో దిల్లీ కోర్టు జారీ చేసిన డెత్ వారెంట్ ప్రకారం శనివారం (ఫిబ్రవరి 1న) ఉదయం ఆరు గంటలకు నలుగురు దోషులకు ఉరితీయాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో మరో దోషి వినయ్ శర్మ రాష్ట్రపతికి క్షమాభిక్ష పెట్టుకున్నాడు. ఈ అభ్యర్థన ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. న్యాయపరంగా అన్ని అవకాశాలూ ఉన్న నేపథ్యంలో ఉరిశిక్ష అమలుపై స్టే విధించాలని కోరుతూ దోషుల తరపు న్యాయవాది ఏపీ సింగ్ గురువారం పటియాలా హౌస్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు .

దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన అదనపు సెషన్స్ జడ్జి ధర్మేంద్ర రాణా డెత్ వారెంట్ పై స్టే విధిస్తూ శిక్ష అమలును వాయిదా వేస్తూ తీర్పు వెలువరించారు . రాష్ట్రపతి వద్ద వినయ్ శర్మ క్షమాభిక్ష పిటిషన్ పెండింగ్ లో ఉన్నందున ఉరిశిక్ష అమలుపై స్టే విధించారు. ఒకే కేసులో ఒకే శిక్ష పడిన దోషుల్లో ఏ ఒక్కరికి శిక్ష అమలు వాయిదా పడినా మిగిలిన వారికీ అది వర్తిస్తుందని తీర్పులో పేర్కొన్నారు. రాష్ట్రపతి క్షమాభిక్ష పిటిషన్ పై నిర్ణయం తీసుకున్న తర్వాత కోర్టు తరువాయి 2లో..



## వెనుకబడిన తరగతులకు
# జగనన్న చేదోడు

**రూ.10 వేలు ఆర్థిక సాయం .. త్వరలో ప్రారంభం**

అమరావతి: నాయీ బ్రహ్మణులకు, టైలర్లకు, రజకులకు ఆర్థిక సాయం అందించాలనే ఉద్దేశ్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జగనన్న చేదోడు కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు అధికారులు తరువాయి 2లో..

# వృద్ధిరేటు సాధిస్తాం

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



హైదరాబాద్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం పార్లమెంట్‌లో ఆర్థిక సర్వే నివేదికను ప్రవేశపెట్టారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వ ృద్ధి రేటు 6 శాతం నుంచి 6.5 శాతం ఉంటుందని నివేదిక పేర్కొన్నది. గత ఏడాది కాలంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి ఆధారంగా ఆర్థిక సర్వే నివేదికను తయారు చేస్తారు. ఇది కేంద్ర బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది. చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ క ృష్ణమూర్తి సుబ్రమణియన్ తన టీమ్‌తో కలిసి ఈ నివేదికను తయారు చేశారు. నేడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో ఈ సర్వే రిపోర్ట్‌ను రిలీజ్ చేశారు.

# ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన బియ్యం పంపిణీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయనుంది. ప్యాక్ చేసిన నాణ్యమైన బియ్యం పంపిణీని అన్ని జిల్లాల్లో అమలు చేయడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పౌరసరఫరాల శాఖతో శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని, సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అధికారులు జిల్లాల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన బియ్యం, నిల్వలకు సంబంధించిన పలు వివరాలను సీఎం జగన్‌కు అధికారులు అందించారు. అదేవిధంగా బియ్యం సరఫరాకు 26.63 లక్షల టన్నులు అవసరం కాగా, ఖరీఫ్, రబీ పంట ద్వారా 28.74 లక్షల టన్నుల బియ్యం అందుబాటులో ఉన్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి సేకరించిన నాణ్యమైన బియ్యం నమూనాలను అధికారులు సీఎం జగన్‌కు చూపించారు. ఈ తరువాయి 2లో..

## మళ్లీ 'సూపర్' భారత్ 7లో..



# విశాఖలో భవనాలు పరిశీలించిన మంత్రి అనిల్

**జలవిహార్ భవన్‌లో అధికారులతో సమావేశం**

విశాఖ: ఏయూలో మంత్రి అనిల్ పర్యటించారు. క్యాంపస్‌లో మంత్రి పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆంధ్రా యూనివర్సిటీలోని జలవిహార్ భవన్‌లో అధికారులతో మంత్రి అనిల్ సమావేశం అయ్యారు. అనంతరం ఇరిగేషన్ భవనాలు, ఖాళీ స్థలాలను మంత్రి పరిశీలించారు. ప్రైవేటు కార్యక్రమం కోసమే వచ్చానని.. ఇప్పుడేమి మాట్లాడనని మంత్రి అనిల్ తెలిపారు. రాజధానిని తరలిస్తున్న నేపథ్యంలోనే మంత్రి ఆంధ్రా యూనివర్సిటీలో పర్యటించినట్లుగా తెలుస్తోంది.

# చట్టం ఎవరికీ చుట్టం కాదు



విశాఖ సిటీ : శాసన మండలి రద్దు తీర్మానాన్ని కేంద్రానికి పంపించామని స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. ఆయన శుక్రవారం విశాఖ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రానికి ఉన్న నిబంధనల ప్రకారమే అన్ని జరుగుతాయి. చట్టం ఎవరికీ చుట్టం కాదు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా తరువాయి 2లో..














# రైతుల ఆందోళన



భీమునిపట్నం : భీమిలి మండలం కె.నగరపాలెం రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు సర్వే నెంబర్ 276/ 5 బంజరు భూముల్లో ఏళ్ల తరబడి చేసుకుంటున్నామని అయితే లాండ్ పూలింగ్ పేరుతో ఎటువంటి సమాచారం లేకుండా ఇక్కడ స్థలం చదును చేసి ప్లాట్లుగా విభజించారని రైతులు ఆందోళనకు దిగారు ఒక ఎకరా ఎన్ని సెంట్లు భూమి రెవెన్యూ అధికారులు లాక్కున్నారని వారు వాపోయారు. మా స్థలం మాకు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు

నాగోతు సింగన్న సాంబ అయితే రైతులు సోమ వారం కలెక్టర్ కార్యాలయ జరగబోవు స్పందన లో ఈ విషయాన్ని తీసుకు వెళ్తామని వారు తెలిపారు.

# వాసుపల్లిని అభినందించిన టీడీపీ నాయకులు



భీమునిపట్నం: విశాఖపట్నం జిల్లా నగర అధ్యక్షుడు గా ఎన్నికైన దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ను గురువారం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయం లో భాధ్యతలు స్వీకరించి నందున భీమిలి తగరపువలస డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, తమ్మిన సూరిబాబు లు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులుగా వాసుపల్లి గణేష్ కుమార్ ని నియమించినందుకు ముందుగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు చెప్పారు. గతంలో వాసుపల్లి గణేష్ కుమార్ నగర అధ్యక్షులుగా ఉండే సమయంలో తెలుగుదేశం పార్టీ పటిష్టం కోసం అహర్నిశలు కష్టించి పనిచేశారని, ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేయడం ద్వారా కార్యకర్తలకు ఎంతో దగ్గర అయ్యారని, విశాఖపట్నం జిల్లాలో ఉండే నాయకులను, కార్యకర్తలను ఒక తాటిమీదకు తీసుకొని వచ్చి పార్టీని బలోపేతం చేశారని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా విశాఖపట్నం తెలుగు తమ్ముళ్లకు, అక్కా చెల్లెళ్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారనీ అన్నారు.

విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులుగా నాల్గవ సారి ఎంపికైన వాసుపల్లి రాకతో జిల్లాలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేడర్ కి నూతనోత్సాహం వచ్చిశీదని, మరలా పూర్వ వైభవం తప్పకుండా వస్తుందని గంటా నూకరాజు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కాసరపు ఎల్లాజి, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, చిలకా నర్సింగరావు, నమ్మి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ లో ప్రతి ఒక్కరి పాత్రా ప్రాముఖ్యమే

**- డ్రైవరు గా పని చేసి రెటైరైన పైడినాయుడు కు ఘనవీడ్కోలు**

**- మెట్రోపాలిటన్ కమిషనర్ - పి.కోటేశ్వర రావు**



విశాఖపట్నం : సంస్థలో పనిచేసే క్రింది స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగి వరకు అందరూ కలసి పనిచేస్తేనే సంస్థ విజయవంతం అవుతుందని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు. విఎంఆర్డిఏలో డ్రైవరు గా 35 సం .ల పాటు పని చేసి రెటైరైన ఎస్.పైడినాయుడు కు కమిషనర్ కోటేశ్వర రావు ఆధ్వర్యం లో శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శరీరం లోని ప్రతి భాగానికి ప్రాధాన్యత ఉన్నట్లే సంస్థ లో పని చేసే ప్రతి ఉద్యోగికి సమాన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అనేక మంది ఉన్నతాధికారుల వద్ద పనిచేసి వారి మెప్పును పొందడం గొప్పవిషయమని కొనియాడారు. సెక్రెటరీ ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ సమయపాలనతో, క్రమశిక్షణ తో పనిచ్చేసిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు తోటి సిబ్బంది పైడి నాయుడు సేవలను కొనియాడారు. అనంతరం రిటైర్మెంట్ బెనెఫిట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్, ఈ ఈ సోమశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డా॥ కె.ఎస్.మోహన్‌కుమార్ మృతికి సిఐటియు సంతాపం

విశాఖపట్నం : ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ కె.ఎస్.మోహన్‌కుమార్ ఈరోజు మధ్యాహ్నం అకాల మరణం పొందారు. ఈయన డాక్టర్‌గా హిందూస్థాన్ షిప్‌యార్డులో దీర్ఘకాలం ఉద్యోగం చేసారు. డాక్టర్‌గా వుంటూ ఐఎన్‌టియుసి నాయకుడుగా షిప్‌యార్డు కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసారు. కార్మికులు, కష్టజీవుల కోసం తుదిశ్వాస విడిచే వరకు పోరాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిల పక్ష కార్మిక సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్వహించారు.

వీరి మృతికి సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.జగ్గునాయుడులు వారికి, వారికుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# యాస్మిన్ మహమ్మద్‌కి పిహెచ్‌డి అవార్డు

**పి.హెచ్ డి అవార్డు కు ప్రొసీడింగ్స్ ను అందజేసిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి**



కంచరపాలెం : స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో కామర్స్ ( వాణిజ్య శాస్త్రం) అధ్యాపకురాలిగా పనిచేస్తున్న యాస్మిన్ మహమ్మద్ ఇటివలే ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం లో ఆచార్య ఎమ్ శారదాదేవి మార్గదర్శకపు పర్యవేక్షణలో నిర్వహించిన ఎంపవర్మెంట్ ఆఫ్ అర్బన్ ఉమెన్ త్రూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ - ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు విశాఖపట్నం సిటీ అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథం కు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి యాస్మిన్ మహమ్మద్ కి పి.హెచ్ డి అవార్డు కు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందజేశారు.

ఈసందర్భంగా యాస్మిన్ మహమ్మద్ ని విభాగం అధిపతి, ఆచార్యులు, డా లంకపల్లి బుల్లయ్య కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా జి మధుకుమార్ , డైరెక్టర్ డా కె సత్యనారాయణ , ప్రిన్సిపాల్ డా జి ఎస్ కె చక్రవర్తి , యూజి కోర్సెస్ డీన్ శ్రీ రియాజ్ మహమ్మద్ , అసిస్టెంట్ డీన్ శ్రీ హెచ్ రంగనాయకులు ,సహచర అధ్యాపకులు అభినందించారు.

# రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా, ఆరోగ్యంగా గడపాలి

*అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు*



విశాఖపట్నం : రిటైర్‌మెంట్ జీవితం, ఆనందంగా, ఆహ్లాదంగా ఆరోగ్యంగా గడపాలని జివియంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు పేర్కొన్నారు. జివియంసి కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రిటైరైన 6 మంది ఉద్యోగులకు సన్మానించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విధులను సంతృప్తికరంగా నిర్వహించి రిటైర్ కావడం పట్ల అభినందన తెలిపారు. డిప్యుటి కమిషనర్ రెవిన్యూ ఫణిరామ్ మాట్లాడుతూ జివియంసిలో పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృష్టంగా పేర్కొన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి సూపరింటెండెంట్ నరశింగరావు అధ్యక్షతవహించారు.

కార్యక్రమంలో ప్రధానవైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, ఎ.ఓ.(అడ్మిన్) ముత్యాలరావు, జివియంసి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పదవీవిరమణ గావించిన సీనియర్ అసిస్టెంట్ బి వీర్రాజు, శానిటరీ సూపర్‌వైజర్ వి.కుమార ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటరావు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ వై.శ్రీధరరావు, అజీజ్ అహ్మద్ మజ్దూర్, ఎస్.వి.జె.కుమారి పి.హెచ్ వర్కర్ లను అదనపు కమిషనర్ విశ్వనాధ సన్యాసిరావు సత్కరించారు.

# తిరుపతిలో బైక్ రెంటల్ సేవలు ప్రారంభించిన రాయల్ బ్రదర్స్

తిరుపతి : బైక్ రెంటల్ సర్వీసెస్ సంస్థ 'రాయల్ బ్రదర్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో తన సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. స్వల్పకాలికంగా, దీర్ఘకాలికంగా చౌకైన, సౌకర్యవంతమైన రెంటల్ సర్వీసులను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా రాయల్ బ్రదర్స్ పేర్కొన్నది. పర్యాటకులకు, భక్తులకు, కళాశాల విద్యార్థులకు, ఫస్ట్ టైం రైడర్లకు, కుటుంబ సభ్యులకు, ప్రయాణికులకు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపింది. రాయల్ బ్రదర్స్ సిఈఓ కం సహ వ్యవస్థాపకుడు అభిషేక్ చంద్రశేఖర్ నూతన సోర్ ప్రారంభిస్తూ 'మొబిలిటీ సేవలను భారతీయులకు తక్కువ ధరలకే అందుబాటులోకి తేవాలని మేం నమ్ముతున్నాం. స్థానికులు గానీ, పర్యాటకులు గానీ నగరాల్లో ప్రయాణం తేలికయ్యేలా చేయడమే వీరి లక్ష్యం. తిరుపతిలో థండర్ బర్ 350ఎక్స్ (ఏబీఎస్), అప్రీలా ఎస్ఆర్ 150, హోండా డియో, యాక్టీవా 5జీ, అవెంజర్ స్ట్రీట్ 221, రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 350, అవెంజర్, డిస్కవర్ 125 మోటారు సైకిళ్లు రెంటల్ సర్వీసులు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. రెండు నిమిషాల్లో బైక్ బుకింగ్: - తిరుపతిలోని అరుణా హాస్పిటల్ వెనుక పీకే లే అవుట్, టాటా నగర్ బస్టాపు సమీపాన గల స్టోర్‌కు విచ్చేయండి. ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు సేవలు లభ్యం. సంస్థ కస్టమర్ సర్వీస్ హెల్ప్ లైన్ నంబర్ 9019595595 ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి గానీ, వెబ్ సైట్ ను సందర్శించి గానీ రెంటల్ సర్వీసులు పొందవచ్చు.

## జేసీ వేణుగోపాల రెడ్డి, ఆర్డీవో కిషోర్ కుమార్‌లు పర్యటన

భీమునిపట్నం: భీమిలి మండలం కాపులుప్పాడ పంచాయతీలలో జేసీ వేణుగోపాల రెడ్డి, ఆర్డీవో కిషోర్‌కుమార్‌లు శుక్రవారం పర్యటించి వారు మాట్లాడుతూ ఉగాది నాటికి పేద వాడు సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందని ఈ మేరకు సర్వే నెంబర్ 108 109 ప్రభుత్వ స్థలాలను వీరు పరిశీలించారు ఈ పంచాయతీలో 190 మందికి మంజూరైన వారికి ఇళ్ల స్థలాలు సరిపోతున్నాయో లేదా అని పరిశీలించారు. అనంతరం ఇక్కడ సచివాలయాన్ని సందర్శించారు. ఉద్యోగుల పనితీరును హాజరు పట్టి తను పరిశీలించి సచివాలయ ఉద్యోగులు గ్రామ వాలంటీర్లు, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని తెలియజేశారు. అనంతరం దాకమర్రి లో హౌసింగ్ సైట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఈశ్వరరావు, ఆర్ ఐలు పి. సౌజన్య, రామకృష్ణలు, విఆర్ఓ బి.అప్పారావు, కార్యదర్శి కరు ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# నవభారత్ నిర్మాణమే లక్ష్యం

భారీగా కేటాయించారని, అక్కడ రైల్వే వ్యవస్థను మరింత మెరుగుపరచనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవలే బోడో సమస్యను పరిస్కరించారని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మరో పదేళ్లు పొడిగించారని రాష్ట్రపతి వివరించారు. గత ఐదేళ్లలో దేశంలో చేపట్టిన కార్యక్రమాల వల్ల భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని, బ్యాంకింగ్ రంగంలో భారత్ గణనీయమైన అభివ ృద్ధి సాధించిందని పేర్నొన్నారు.

***సీఏఏ వల్ల ఎవరికి ఎలాంటి నష్టం కలగదు..***

పౌరసత్వ సవరణ చట్టంపై మాట్లాడుతూ.. గాంధీ స్పూర్తితో పాకిస్తాన్‌లో ఉన్న హిందువులు, సిక్కులు, క్రైస్తవులకు పౌరసత్వం ఇస్తున్నామని, ఇది మన కర్తవ్యమని తెలిపారు. సీఏఏ వల్ల ఎవరికి ఎలాంటి నష్టం జరగలేదని, అందరికి న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని కోవింద్ వెల్లడించారు. పాలనా విభాగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, ప్రభుత్వ సేవలను వేగవంతంగా ప్రజలకు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో తోడ్పడుతుందని కోవింద్ స్పష్టం చేశారు. దేశంలో ఉన్న రైతుల సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమానికి భారీగా నిధులు వెచ్చించారని తెలిపారు.దేశంలో 27వేల ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గంగా ప్రక్షాలన మంచి ఫలితాన్నిస్తోందన్నారు. భారత్‌లో విదేశీ పర్యాటకుల సంఖ్య పెరిగిందని, గుజరాత్‌లో ఏర్పాటు చేసిన స్టాట్యు ఆఫ్ యునిటీని(సర్దార్ వల్లబాయ్‌పటేల్ విగ్రహం) చూసేందుకు వేల సంఖ్యంలో విదేశీయులు వస్తున్నారని కోవింద్ తెలిపారు.

***విదేశీ పెట్టుబడుల సంఖ్య గణనీయంగా పెరిగింది..***

జీఎస్టీ విధానం వల్ల ఆర్థిక రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, ఈ విధానం అమలు వల్ల రాష్ట్రాలు కూడా పలు ప్రయోజనాలు పొందుతున్నాయని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం వచ్చినా భారత్ బలంగానే ఉందని, దేశంలో విదేశీ పెట్టుబడుల సంఖ్య గణనీయంగా పెరిగిందని రామ్‌నాథ్ తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తుందని కోవింద్ వెల్లడించారు. అంతరిక్ష పరిశోధనల్లో గణనీయమైన ప్రగతి సాధించామని కోవింద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇస్రో చేపట్టిన చంద్రయాన్-2 విఫలమైనా అంతరిక్షంపై దేశ ప్రజల్లో ఆసక్తి పెరిగిందని, చంద్రయాన్-3కి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని గుర్తుచేశారు.దేశ అంతర్గత భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రామ్‌నాథ్ కోవింద్ వెల్లడించారు. ఇతర దేశాలతో సత్సంభాదాలు కొనసాగిస్తూనే దేశ సైనిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు సైనిక విభాగంలో భారీ మార్పులు తీసుకొచ్చామని, వారికి అత్యాధునిక ఆయుధాలను అందించామని రామ్‌నాథ్ కోవింద్ వెల్లడించార. రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగం తర్వాత భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కాగా నల్ల బ్యాడ్జీలు ధరించి విపక్షాలు తమ నిరసనను వ్యక్తం చేశాయి.

# వెనుకబడిన తరగతులకు జగనన్న చేదోడు

వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ ఏడాది రూ. 10వేల చొప్పున ఐదేళ్లపాటు వారికి ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయీ బ్రహ్మణులకు, టైలర్లకు, రజకులకు ప్రతి ఏడాది రూ. 10వేల చొప్పున అందిచాలని సంక్షేమ శాఖ ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాచారం.

# నిర్భయ దోషులకు ఉరి వాయిదా

మరోసారి డెత్ వారెంట్ ఇవ్వనుంది. డెత్ వారెంట్ పై స్టే ఇవ్వడం ఇది రెండోసారి. వాస్తవానికి జనవరి 22నే నిర్భయ దోషులకు ఉరితీయాల్సి ఉండగా తొలిసారి స్టే విధించారు . దీంతో ఫిబ్రవరి 1న ఉరితీయాలని డెత్ వారెంట్ జారీ చేయగా తాజా రెండోసారి స్టే విధించడం గమనార్హం. మరోవైపు నిర్భయ కేసు విచారణ సమయంలో తాను మైనర్ నంటూ పిటిషన్ వేసిన దోషి పవన్ గుప్తా మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను శుక్రవారం కొట్టివేసింది.

# చట్టం ఎవరికీ చుట్టం కాదు

ఉన్న సమయంలో మండలిని రద్దు చేశారు. రాజధాని రైతులతో ప్రభుత్వం వేసిన కమిటీ మాట్లాడుతుంది. రైతులతో పాటు రైతు కూలీలకు కూడా పెన్షన్ అందచేస్తామని శాసన సభ వేదికగా ప్రకటించారు. కృత్రిమ ఉద్యమాల గురించి నేను మాట్లాడను. నిజంగా ఉద్యమం జరిగితే దానికి అందరూ మద్దతిద్దాం అని పేర్కొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి నాణ్యమైన బియ్యం పంపిణీ

క్రమంలో సీఎం జగన్ శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, గుంటూరు, కడప జిల్లాల్లోని నాణ్యమైన బియ్యం నమూనాలను పరిశీలించారు. కాగా ఏప్రిల్ 1వ తేదీ నుంచే అన్ని జిల్లాల్లో నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయడానికి జిల్లాకో నియోజకవర్గం చొప్పున ప్యాక్‌చేసిన నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం 30 చోట్ల 99 బియ్యం ప్యాకింగ్ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఇందులో 41 సివిల్ సప్లైస్‌వి కాగా, 58 చోట్ల పీపీపీ మోడల్ ప్యాకేజ్‌డ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. నెలకు 2 వేల టన్నుల బియ్యాన్ని ప్యాకేజీ చేసే సామర్థ్యం ఉన్న యూనిట్‌ను ప్రతి 30, 40 కిలో మీటర్ల పరిధిలో ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో సత్వర పంపిణీ కోసం తగిన సిబ్బంది, వాహనాలను అధికారులు ముందుగానే గుర్తించినట్లు సీఎం జగన్‌కు తెలిపారు. అయితే పర్యావరణానికి హాని జరగకుండా బియ్యాన్ని ప్యాక్‌చేయడానికి వాడుతున్న సంచులను తిరిగి సేకరించేలా చూడాలని సీఎం జగన్ అధికారులకు అదేశించారు. ఇక ఏప్రిల్ 1 నుంచే అన్ని జిల్లాల్లో నాణ్యమైన బియ్యం పంపిణీ చేసేందుకు సీఎం జగన్ ప్రభుత్వం ఏప్రిల్ నుంచి జిల్లాకో నియోజకవర్గం చొప్పున ప్యాక్‌చేసిన నాణ్యమైన బియ్యం పంపిణీ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. ఇందుకు ఏప్రిల్ 1 నాటికి 22 నియోజకవర్గాల్లో, మే నాటికి 46 నియోజకవర్గాలు, జూన్‌నాటికి 70 నియోజకవర్గాలు, జులై నాటికి 106, ఆగస్టు నాటికి 175 నియోజకవర్గాల్లో దశల వారిగా పంపిణీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# జింక్ క్రీడా మైదానంలో షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



గాజువాక: పారిశ్రామికప్రాంతం జింక్ క్రీడా మైదానంలో లవ్లీ ప్లేయర్స్ ఆధ్వర్యంలో షటిల్ బ్యాండ్మింటన్ క్రీడా పోటీలు ప్రారంభమైయ్యాయి. శుక్రవారం నిర్వహించిన ఈ టోర్నమెంట్‌ను వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రారంభించారు. ముందుగా ట్రోఫీని ఆవిష్కరించి క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మూడు రోజులపాటు ఈ క్రీడా పోటీలు జరగనున్నాయని, ఇందులో 16జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. తొలిరోజు ఆరు మ్యాచ్‌లు జరిగాయని, చివరి రోజు విజేతలకు బహుమతులను, నగదును పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వైరస్ గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు : మంత్రి ఆళ్ల నాని

పశ్చిమగోదావరి : కరోనా వైరస్‌పై రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మంత్రి ఆళ్ల నాని శుక్రవారం మాట్లాడారు. ఎవరికైనా 28 రోజుల్లోపు జ్వరం, దగ్గు, జలుబు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే మాస్క్ ధరించి సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని సూచించారు. అత్యవసర సమాచారం కోసం టోల్ ఫ్రీం నంబర్లు..1100, 1102 లేదా 7013387382, 8008473799 మొబైల్ నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లాల వారీగా నోడల్ అధికారులను నియమించారు. విమానాశ్రయాలు, పోర్టులలో కరోనా వైరస్ గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని, అందుబాటులో స్కానింగ్ పరికరాలు, మాస్క్‌లు ఏర్పాటు చేయాలని అధికారాలకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర స్థాయి అధికారులకు ప్రభుత్వం ఇప్పటికే గైడ్ లైన్స్ ఇచ్చిందని, జిల్లా స్థాయి వరకు గైడ్ లైన్స్ అందాయా? లేదా? అని ఆరా తీశారు. రాష్ట్ర పరిధిలోని పోర్టులలో ఆయా జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పథకాలను ఆకళింపు చేసుకుని

# ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఇళ్ల స్థలాల ప్లాట్ల లే అవుట్ల పరిశీలన
- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి



విశాఖపట్నంః రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పరిపాలనను చేరువ చేయడానికి గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసిందని, ఆ లక్ష్యం దిశగా ఉద్యోగులు పని చేసినప్పుడే సార్థకత కలుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన భీమునిపట్నం మండలం కాపులుప్పాడ గ్రామంలో గ్రామ సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ప్రభుత్వ పథకాలను ఆకళింపు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని, స్పందన కార్యక్రమంలో వారిచ్చే వినతులను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు.

ప్రతి సచివాలయంలోనూ సంక్షేమ పథకాల వారీగా లబ్ధిదారుల జాబితా, ఆ పథకం యొక్క అర్హత ప్రమాణాలు, సంప్రదించవలసిన అధికారుల పూర్తి వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు జాబితాలను ప్రదర్శించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారా? లేదా? అని తనిఖీ చేశారు. జాబితాలను పరిశీలించారు. ఉద్యోగులు వారి జాబ్ చార్ట్ ను క్షుణ్ణంగా అర్థం చేసుకొని, విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం ఆయన భీమునిపట్నం మండలం కాపులుప్పాడ గ్రామంలో ఇళ్ల స్థలాల పంపిణీ కై వేసిన ప్లాట్ల లేఅవుట్ ను పరిశీలించారు. అనంతరం దాకమర్రి గ్రామంలోనూ ఇళ్ల స్థలాల పంపిణీ ప్లాట్ల లేఅవుట్ ను పరిశీలించారు.

తర్వాత పద్మనాభం మండలం రేవిడి గ్రామం లోనూ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి వేసిన ప్లాట్ల లేఅవుట్ ను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఇంకా ఆనందపురం మండలం వేముల వలస గ్రామం లోనూ, వెల్లంకి గ్రామంలోనూ లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి ఉద్దేశించి వేస్తున్న ఇళ్ల స్థలాల ప్లాట్ల లే అవుట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, భీమిలి తహసిల్దారు ఈశ్వరరావు, పద్మనాభం మండలం తహసీల్దార్ ఎం. త్రినాధ రావు నాయుడు, ఆనందపురం ఎంపీడీవో ఎం. లోవరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంపద సృష్టికి, సమాజహితానికి టెక్నాలజీ వినియోగం

**గీతం సిఎస్ఐ సదస్సులో ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు**




సాగర్‌నగర్ః సంపద సృష్టికి, సమాజ హితానికి టెక్నాలజీ వినియోగించాలని ఐటి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఆర్ ఎల్.నారాయణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఇ) విద్యార్థి విభాగం శుక్రవారం నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థల ప్రగతికి టెక్నాలజీ, నూతన వాణిజ్య సూత్రాలు సమ స్థాయిలో అవసరమన్నారు. అవకాశాలు నుంచి నూతన వాణిజ్యాన్ని అభివృద్ధి చేయడం యువత తెలుసుకోవాలన్నారు. నిమాయి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీధర్ కొషరాజు మాట్లాడుతూ మిషన్ లెర్నింగ్‌కు, డేటాసైన్సుకు పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. కంప్యూటర్ సైన్సు ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి మాట్లాడుతూ దాదాపు 1200 మంది గీతం కంప్యూటర్ సైన్సు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ ఏడాది ఉద్యోగఅవకాశాలు లభించాయని తెలిపారు. విద్యార్థులను బ్లాక్‌చైన్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, మొబైల్ ఫస్ట్ వంటి టెక్నాలజీలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. దాదాపు కోటి రూపాయల వ్యయంతో ప్రత్యేక వర్చువల్ రియాలిటీ ప్రయోగశాల గీతం లో ఏర్పాటు కాన్నుదని తెలిపారు . గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు మాట్లాడుతూ విద్యార్థులలో నూతన ఐటి పరిజ్ఞానం పై అవగాహన పెంచటానికి సిఎస్ఐ విద్యార్థి విభాగం చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో సిఎస్ఐ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కె.లవకుమార్, ఫ్యాకల్టీ కో-ఆర్డి నేటర్ కె.నీలిమా సంతోషి, ఫ్యాకల్టీ సలహాదారు ప్రొఫెసర్ ఆర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ప్రస్తుతం మార్కులు కన్నా

**టెక్నికల్ పరిజ్ఞానం అవసరం జాయింట్ కలెక్టర్ శివ శంకర్**



భీమునిపట్నం: ఇంజి నీరింగ్ చదువుతున్న ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని దాని కొరకు నిరంతరం కష్టపడి సాధించుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి వి జి డి ప్రసాద్ రెడ్డి అన్నారు. తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జ్ఞాన్ 2కె 20 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. విశాఖ జాయింట్ కలెక్టర్ ఎల్. శివ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థికి ప్రస్తుతం మార్కులు కన్నా టెక్నికల్ పరిజ్ఞానం అవసరమని తెలిపారు ప్రతి విద్యార్థిలో సాధించాలనే తపన ఉంటుందని దాన్ని సాధించినవారే ఉన్నతులు గా నిలుస్తారని తెలిపారు ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైనఅనలిటిక్స్ సి ఓ ఇ మేనేజర్ దీపక్ మెకా మాట్లాడుతూ విద్యార్థులు క్యాంపస్ రిక్రూటెమ్మెంట్ డ్రైవ్లో ఉద్యోగాలు సంపాదించుకోవడానికి వారి యొక్క సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు ఎన్ ఐ టి వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థులు వాటిని గుర్తించి వాటికి పరిష్కార మార్గాలను కనుక్కోవాలని తెలిపారు. కళాశాల చైర్మన్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మొత్తం శ్రీనివాసరావు మాట్లాడుతూ అవంతి విద్యా సంస్థల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విధేయత మరియు క్రమశిక్షణ కలిసి ఉండాలని ఉద్యోగాల కోసం కాకుండా పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలని ఆకాంక్షించారు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ .వి. ఎన్ గణేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారని వారి కోసం పేపర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, మరియు లైవ్ ఎక్స్ పో లను నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎం నందీష్ కార్యదర్శి ప్రియాంక ఎండి శ్రావణ్ కుమార్ ప్రిన్సిపాల్ మోహన్ రావు, సుబ్బారావు, వెంకటపతి రాజు డైరెక్టర్లు చంద్రశేఖర్ రాఘవరావు మరియు కళాశాల వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ల గడువు పెంచిన ఇగ్నో

**ఫిబ్రవరి 15, 2020 వరకు ఇగ్నో ప్రవేశాలకు అవకాశం**

**ఆన్‌లైన్ విధానం ద్వారానే అడ్మిషన్లు.**

**ఎస్.సి/ఎస్.టిలకు అడ్మిషన్ ఫీజు మినహాయింపు**

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జనవరి 2020 కి గాను అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. సర్టిఫికేట్, డిప్లొమా, పి.జి.డిప్లొమా, డిగ్రీ మరియు పి.జి. కోర్సులలో ప్రవేశాలకు చివరితేదీ 15.02.2020. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో అనగా ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా మరియు యానాం

లలో నివసించే అభ్యర్థులు ఆన్లైన్ విధానంలో కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. https://ignouadmission.samarth.edu.in/

వివరాల కోసం :

ఉషోదయ జంక్షన్, ఎర్విన్ కాలనీలో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని 0891-2511200/300 ఫోన్ నంబర్స్ ద్వారా సంప్రదించవచ్చు rcvisakhapatnamignou.ac.in ఈ మెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

## రుమేటిక్ వ్యాధులపై 'గీతం' వర్క్‌షాప్

సాగర్‌నగర్: కీళ్ళ సంబంధమైన వ్యాధుల పరీక్షలో, చికిత్సా విధానంలో జరుగుతున్న పరిశోధనలను వివరించడానకి గాను గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాల మైక్రోబయోలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) రుమటాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రంజన్ గుప్తా హాజరై వైద్యులకు తమ పరిశోధన ఫలితాలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న గీతం ప్రొ-వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు మాట్లాడుతూ వైద్య రంగంలోని వారు సైతం ఎప్పటకప్పుడు నూతన అంశాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా వృత్తిలో రాణించి అత్యుత్తమ వైద్య సేవలను అందించగలుగుతారని పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొన్న వైద్యులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతి పద్మజ, మైక్రోబయోలజీ విభాగం అధిపతి డాక్టర్ పి.హేమ ప్రకాశ్ తదితరులు హాజరై ప్రసంగించారు.

## పని ప్రదేశాలలో లైంగిక వేదింపులకు అడ్డు కట్ట వేయాలి

**- జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి**



సింథియా/ములగాడ: ఇటీవలకాలంలో పని ప్రదేశాలలో లైంగిక వేదింపులు ఎక్కువయ్యాయని, వీటిని అరికట్టడానికి ప్రతి సంస్థలో ఒక అంతర్గత ఫిర్యాదుల విభాగం తప్పక ఉండాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి పేర్కోన్నారు. విశాఖ జిల్లా మాడుగులలో శుక్రవారం జరిగిన సమావేశంలో భాగ్యలక్ష్మి పాల్గొని సెయింట్ ఆన్స్ పాఠశాల, ఆసుపత్రి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో, పోష్ చట్టం మొదలైన వాటిగురించి తెలియజేసారు. 18సంలోపు బాలికలపై లైంగిక దాడులు, హింస జరిగితే పోక్సోచట్టాన్ని, పనిప్రదేశంలో 18సం. నిండిన మహిళలపై లైంగిక అత్యాచారాలు, హింస జరిగితే పోష్ చట్టాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి సంస్థలో అంతర్గత ఫిర్యాదుల విభాగం ఉండాలని, దానిలో కనీసం 4గురు సభ్యులు ఉండాలని, మహిళల అభ్యున్నతికి పాటుపడే చట్టాలపై పరిజ్ఞానం ఉన్న మహిళ సీనియర్ ఉద్యోగినిని కమిటీ చైర్‌పర్సన్ చెయ్యాలని, కమిటీలో ఒక బయటి వ్యక్తి తప్పక ఉండాలని, ఆవ్యక్తి మహిళా ఉద్యమంతో సంబంధం ఉన్న వ్యక్తి అయ్యిండాలని, మిగిలిన వారు సంస్థలోని ఉద్యోగులై ఉండాలని ఆమె తెలిపారు. ఈ కమిటీకి బాధితురాలుగాని, ఆమె తరుపున మరే ఇతర ఉద్యోగినికాని ఫిర్యాదు చెయ్యవచ్చునని అన్నారు. కమిటీ ఇచ్చే నివేదికను బట్టి లైంగిక హింసకు పాల్పడిన వ్యక్తికి శిక్ష ఉంటుందని అన్నారు.

మాడుగుల సెయింట్‌ఆన్స్ స్కూలు ప్రిన్సిపల్ సిస్టర్ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాద్యాయులు, హాస్పటిల్ సిబ్బంది, మహిళామండలి ఏనిమేటర్స్, సామాజిక కార్యకర్తలు, జాతీయ సేవా పథకం వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో విద్యార్థి అనుమానాస్పద మృతి

విశాఖపట్నం : నగరంలోని సంజయ్‌గాంధీ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. పాఠశాలలో విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. స్కూల్‌లోనే హతమార్చారంటూ విద్యార్థి తల్లి ఆరోపించింది. ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌లో మృతుని బంధువులు ఫిర్యాదు చేశారు. సీఐ కిషోర్ ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదవశాత్తు చనిపోయాడా? లేక ఎవరైనా చంపారా? అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి

**- పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు - అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి**

**- పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు - అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలి**



విశాఖపట్నం : రోడ్లు భవనాలు, తాగునీటి ప్రాజెక్టులు మొదలైనవి నిర్మించే క్రమంలో నాణ్యతను తప్పకుండా పాటించాలని పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జీవీఎంసీ సమావేశ మందిరంలో జిల్లాలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన శాసనసభ్యులు జిల్లా కలెక్టరు, వివిధ శాఖల జిల్లా అధికారులతో పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమం, ఆర్డబ్ల్యూఎస్ పనులపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. ఆర్థిక సంవత్సరం పూర్తవుతున్నందున మంజూరైన అభివృద్ధి పనులన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామీణ గిరిజన ప్రాంతంలోని 10 నియోజకవర్గాలకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయా అధికారులతో శాసనసభ్యులతో నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. రోడ్లు, తాగునీటి పనులు, భవనాలు ఎన్ని మంజూరు అయినది, వాటిలో పూర్తి చేసినవి, వివిధ దశలో ఉన్న వాటిని గూర్చి వివరాలు, సమస్యలు గురించి చర్చించారు. గ్రామ వార్డు సచివాలయాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎలమంచిలి శాసనసభ్యులు ఇసుక లభ్యతపై అడుగగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గెడ్డలు, నదుల నుండి ఇసుకను తీసుకోవచ్చని, మంజూరు చేసే అధికారం గ్రామ సెక్రటరీ కి ఉన్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ నిర్మాణాలు చేసే టప్పుడు ఎక్కడైనా పొరపాటు జరిగినట్లయితే వెంటనే సరి చేసుకోవాలన్నారు. నాణ్యతా లోపాలను గుర్తించినట్లయితే సంబంధిత అధికారులపై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. సచివాలయ భవనాల నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వివిధ శాఖల అధికారుల సమన్వయంతో సంప్రదించి పనులు చేపట్టాలన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులను సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు యు.వి. సూర్యనారాయణ రాజు, కరణం ధర్మశ్రీ, కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, ఏ.అదీప్ రాజ్, గొల్ల బాబురావు, పంచాయతీ రాజ్ ఎస్. ఈ. సుధాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాగార్జున, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. గోవిందరావు, డ్వామా పిడి సందీప్, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హజ్ హుమ్రా యాత్రికులకు సత్కారం



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది వివిద ప్రాంతల నుండి హజ్ హుమ్రా యాత్రకు వెళ్తున్న ముస్లిం సోదరులకు , మహిళలకు డాక్టర్ జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ -ఈ -అల్ ఖాదిర్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కొలని ప్రజలు ఘనంగా సత్కరించారు .

అంతకు ముందు మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన ముస్లిం సోదరులు వారి హజ్ హుమ్రా యాత్ర సఫలీకృతం కావలని ఆకాంక్షించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు .

కార్యక్రమంలో మస్జిద్ కమిటి అద్యక్షులు మున్న , ఉపాధ్యక్షులు మహమ్మద్ సర్వర్ , కార్యదర్శి అన్సర్ వలి పెద్ద సంఖ్యలో స్థానిక ముస్లిం సోదరులు పాల్గున్నారు .

## చంద్రబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేయటం దారుణం : పల్లా

విశాఖపట్నం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిష్టి బొమ్మను దగ్ధం చేయటం దారుణమని టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ అన్నారు. శాంతియుతంగా చేస్తున్న ర్యాలీలను పోలీసుల సహాయంతో అడ్డుకోవడం అన్యాయమని చెప్పారు. చంద్రబాబు దిష్టిబొమ్మలను వాలంటీర్లతో దగ్ధం చేయిస్తున్నారని ఆరోపించారు. మేము కూడా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేస్తామన్నారు. విశాఖకు రాజధాని రాకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారనడం సరికాదని తెలిపారు. రైతులకు అన్యాయం చేసి రాజధాని విశాఖకు రావటం న్యాయమేనన్నారు.

## పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై కారు బోల్తా

రంగారెడ్డి: పీవీ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నెం.248 వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకువెళుతున్న కారు అదుపతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలు అయ్యాయి. కారును క్రేన్ సాయంతో తొలగించిన పోలీసులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చేశారు.

# విజయభాను సంపాదకీయం

## సంచలన కరోనా

చైనా జంతు మార్కెట్ నుంచి వైరస్ విస్తరించినందు వల్ల మాంసం అమ్మే దేశవాళీ మార్కెట్లన్నీ మూసివేయాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. దీనివల్ల కార్పొరేట్ సంస్థలు నడిపే భారీ కబేళాలు, గొలుసు ఆహార అమ్మక వ్యవస్థలు మాత్రమే మిగులుతాయి. కానీ కార్పొరేట్ సంస్థలు నిర్వహించే భారీ కబేలాలు కూడా వైరస్‌కు పుట్టినిళ్ళనేది గతంలోనే ధ్రువపడ్డది. మెక్సికోలోని పందుల వధశాల దగ్గర భారీగా పడేసిన వ్యర్థ పదర్థాల దగ్గరికి పక్షులు చేరుతున్న క్రమంలోనే కొత్త వైరస్ పుట్టుకొచ్చిన ఉదంతాలున్నాయి. చైనాలో పెద్ద ఎత్తున ప్రాణాలను బలిగొంటున్న కరోనావైరస్ మన దేశంలో కూడా అడుగు పెట్టడంతో అప్రమత్తం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. చైనాలోని వూహాన్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థికి ఈ వైరస్ సోకినట్టు కేరళలోని దవాఖానలో ధ్రువీకరించారు. కేరళలోని మరో ఏడుగురిని కూడా ఏకాంతంలో పెట్టి గమనిస్తున్నారు. మరికొందరిపై ద ృష్టి నిలిపినట్టు తెలుస్తున్నది. విమానాశ్రయాల నుంచి వచ్చేవారిపై వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో మన దేశంలో జాగ్రత్తగా వ్యవహరించవలసిందే. ఈ రోగుల లక్షణాలు, చికిత్స విధానాలపై ఇతర దేశాలతో చర్చిస్తూ అవగాహన పెంచుకోవాలె. కరోనావైరస్ మూలంగా చైనాలో 170 మంది మరణించారంటే సాధారణ విషయం కాదు. ఏడు వేల ఏడువందలకు పైగా కేసులు నమోదయ్యాయి. టిబెట్‌లో కరోనావైరస్ సోకిన రోగి కనిపించ డంతో ఈ వైరస్ చైనాలోని అన్ని ప్రాంతాలకు విస్తరించిందని ధ్రువపడ్డది. తూర్పు, ఆగ్నేయాసియా దేశాలలో ప్రబలుతున్నది. దాదాపు పదిహేను దేశాలలో డెబ్బయి మందికి సోకినట్టు తెలుస్తున్నది. సుదూర అమెరికాలో కూడా ఐదుగురికి ఈ వైరస్ సోకినట్టు వెల్లడైంది. చైనాతో ఉన్న 2, 600 మైళ్ళ పొడవైన సరిహద్దును మూసివేయాలని, వీసాలను తగ్గించాలని రష్యా ఆలోచిస్తున్నది. ఈ వ్యాధి సోకిన వారిని ఒక దీవిలోకి పంపించాలని ఆస్ట్రేలియా భావిస్తున్నది. కరోనావైరస్ ఒక చైనాకే పరిమితమైంది కాకుండా ప్రపంచవ్యాప్త సమస్యగా మారిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. కరోనావైరస్ వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో దీనిని ప్రపంచ మహమ్మారిగా ప్రకటించాలా అనే విషయమై ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్చిస్తున్నది. వైరస్ ఎప్పుడూ మార్పు చెందుతూ ఉంటుంది కనుక చికిత్సా విధానం కష్టం. ఇప్పటి వరకు ఈ వైరస్‌కు వ్యాక్సిన్ కనుగొనలేదు. ఈ వైరస్ చైనాలోని మాంసాహార మార్కెట్ నుంచి విస్తరించింది నిజమే అయినప్పటికీ, అక్కడి నుంచి మొదలైంది కాదని శాస్త్రవేత్తలు అంటున్నారు. మరోచోటి నుంచి అక్కడికి వ్యాపించిందని తెలుస్తున్నది. అయితే ఈ వైరస్ మొదట ఎక్కడ మొదలైందీ ఇంకా చెప్పలేని పరిస్థితి ఉన్నది. గబ్బిలం నుంచి జంతువులకు వచ్చి ఉంటుందనేది ఒక అభిప్రాయం. ఈ వైరస్ పుట్టుక గురించి ఇప్పటికిప్పుడు చెప్పలేని పరిస్థితి ఉందని, దానిని పట్టుకోవడం అంత సుల భం కాదని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఒకప్పు డు మనుషులు జంతువులు కలిసి బతికిన రోజు లు లేవా? ఇంటికి సమీపంలోనే కోళ్ళు పశువులను పెంచుకునేవారు. పెంపుడు జంతువులు కాళ్ళలో పడి తిరిగాడేవి. పశు పక్ష్యాదులతో దగ్గరగా ఉండటం వల్లనే రోగాలు వ్యాపించవు. ఇట్లా భయానకమైన వైరస్‌లు కొత్తరకాలవి రూపొందుతూ ప్రాణాంతకం కావడానికి ఇతర కారణాలేమిటో పరిశోధించాలె. చైనా జంతు మార్కెట్ నుంచి వైరస్ విస్తరించినందు వల్ల మాంసం అమ్మే దేశవాళీ మార్కెట్లన్నీ మూసివేయాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. దీనివల్ల కార్పొరేట్ సంస్థలు నడిపే భారీ కబేళాలు, గొలుసు ఆహార అమ్మక వ్యవస్థలు మాత్రమే మిగులుతాయి. కానీ కార్పొరేట్ సంస్థలు నిర్వహించే భారీ కబేలాలు కూడా వైరస్‌కు పుట్టినిళ్ళనేది గతంలోనే ధ్రువపడ్డది. మెక్సికోలోని పందుల వధశాల దగ్గర భారీగా పడేసిన వ్యర్థ పదర్థాల దగ్గరికి పక్షులు చేరుతున్న క్రమంలోనే కొత్త వైరస్ పుట్టుకొచ్చిన ఉదంతాలున్నాయి. దేశవాళీ, సంప్రదాయ అంగళ్ళయినా, భారీ కబేళాలైనా పరిశుభ్రతను పాటించినప్పుడు ఏ వైరస్‌లు సంక్రమించవు. భారీ కబేళాల కన్నా స్థానిక ఆహార వ్యవస్థలను ప్రోత్సహించడమే సరైన పద్ధతి. అయితే పరిశుభ్రతా విధానాలను మాత్రం కచ్చితంగా అమలు చేయాలె. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనావైరస్ గురించి తీవ్రంగా చర్చించు కుంటున్న సందర్భంలోనైనా వివిధ దేశాలలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితులపై ద ృష్టి సారిస్తే బాగుంటుంది. మహమ్మారి ఏదైనా వ్యాపించినప్పుడు తక్షణం స్పందించడం మంచి విధానమే. కానీ ఇదే శ్రద్ధ సాధారణ పరిస్థితుల్లో ఆరోగ్య పరిరక్షణపై పెడితే ప్రపంచం కొంత ఆనందమయంగా ఉంటుంది. సంచలన వార్తలకే స్పందించే కాలమిది. బస్సు ప్రమాదంలో ఒకే రోజు పది మంది మరణిస్తే అది సంచలన వార్త అవుతుంది.

## బ్యాంకు ఉద్యోగుల ఐక్య వేదిక (యు.ఎఫ్.బి.యు.)



విశాఖపట్నం : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యు.ఎఫ్.బి.యు) పిలుపుమేరకు, బ్యాంక్ ఉద్యోగుల ద్వైపాక్షిక వేతన సవరణ ఒప్పందము నవంబర్ 2017తో ముగియటంతో, వేతన సవరణతోపాటు న్యాయమైన 12 డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యోగులు, అధికారులు 10 లక్షల మంది రెండు రోజులు అనగా జనవరి 31 మరియు ఫిబ్రవరి1న సమ్మెలో పాల్గొంటున్నారు. బ్యాంకు యజమాన్యాల సమాఖ్య (ఐ.బి.ఎ) ఉద్యోగులకు అర్ధవంతమైన వేతన సవరణ చేయుటకు సుముఖముగా లేదు. బ్యాంకులు నిర్వహణ లాభం పొందుతున్నప్పటికీ, వేలకోట్లు మొండి ఋణాల ఎగవేతదార్లకు కేటాయింపులవలన నిఖర నష్టాలలోకి బ్యాంకులు నెట్టివేయబడుచున్నవి. వేతన సవరణకు బ్యాంకుల లాభాలతో ముడిపెట్టడం అన్యాయమని నూతన పెన్షన్ పెంచాలని, బ్యాంకు అధికార్లకు నిర్థిష్ట పని గంటలుండాలని, కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, డిజిటల్ సేవలు, ప్రత్యేక ఏ.పి.పి.లు వేల సంఖ్యలో ఏటిఎమ్‌ల ద్వారా సేవలందిస్తుండడం వలన వారానికి 5 రోజుల పనిదినాలను కల్పించాలని, అన్ని శాఖలలో ఒకే పనివేళలు కల్పించాలని, స్పెషల్ ఎలవెన్సును బేసిక్‌లో కలపాలని న్యాయమైన డిమాండ్లతో ఐ.బి.ఎ./గవర్నమెంట్‌కి వ్యతిరేకంగా ఉద్యోగులు అధికార్లు నినాదాలు చేసారు.

ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యు.ఎఫ్.బి.యు) కన్వీనర్ సి.బి.డి.సుందర్, ఎ.సుష్మ, జి.ఎస్.చంద్రశేఖర్, ఎ.యుగంధర్, ఆర్.వి. రవికుమార్, ఎం.ఎస్.భాస్కర్, పి.ఆర్.ఎన్.ప్రసాద్, ఆర్.వసంతరావు, ఎమ్.ఎన్.గిరి, శ్రీనివాస్, పి.మంగపతి, బి.కృష్ణమోహన్, సి.హెచ్.శ్రీనివాస్, టి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు కాదు.. ప్రజా సేవకులు

### బి.సి.కార్పొరేషన్ యండి రామారావు వెల్లడి

శ్రీకాకుళం : గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వారందరూ ప్రభుత్వ ఉద్యోగులమనే భావన విడనాడి ప్రజా సేవకులమని గుర్తెరగాలని బి.సి.కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ యం.రామారావు వెల్లడించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన స్థానిక బాదుర్లపేటలోని వార్డు సచివాలయం నెం.21ను సందర్శించారు.

ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో ముచ్చటించారు. గ్రామ స్వరాజ్య దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను చేపట్టిందన్నారు. ప్రజలకు కావలసిన అన్ని సమస్యలు తమ గ్రామం లేదా వార్డులోనే పరిష్కారం అయ్యే దిశగా దీన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో పనిచేసేవారంతా ప్రభుత్వ ఉద్యోగులమనే భావన ఉండకూడదని, మీరూ, మేము మనందరం ప్రజా సేవకులమని గుర్తుచేసారు. ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మనకు చక్కని అవకాశాన్ని కల్పించిదనే భావన ఉండాలన్నారు. ఉద్యోగాన్ని కష్టంతో కాకుండా ఇష్టపడి పనిచేయాలని కోరారు. ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి సిబ్బందిని నియమించిందో అది పూర్తిగా నెరవేర్చేదిశగా సిబ్బంది పనిచేయాలని కోరారు. అనంతరం బి.సి.కార్పొరేషన్ ద్వారా రూ.2.00లక్షల రుణం పొంది బాదుర్లపేటలో కిరాణా షాపును నిర్వహిస్తున్న పి.చక్రపాణి దంపతులను, పాతశ్రీకాకుళంలో వెల్డింగ్ షాపును నిర్వహిస్తున్న కనకం పార్థసారధిలను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బి.సి.కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు పొంది స్వయంఉపాధి పొందడమే కాకుండా భవిష్యత్తులో మరింత మందికి ఉపాధికల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, విశాఖపట్నం బి.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, జి.పెంటోజి, వార్డు సచివాలయ పర్యవేక్షకులు కె.శంకరరావు, సీనియర్ సహాయకులు జి.గోపి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ ఈనగర అధ్యక్షునిగా ఎన్నికైన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మి శివప్రసాద్, సింహాచలం, కోటేశ్వరరెడ్డి, నాగేంద్ర, తెలుగుదేశం నాయకులు తదితరులు వాసుపల్లికి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముక్కలు కాకుండా అమరావతిగాని, కర్నూలు గాని లేదా విశాఖను గాని ఏదో ఒకటి రాజధానిగా ప్రకటించాలని కోరారు.

## వైఎస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత



భీమునిపట్నం : స్థానిక 18వ వార్డు, గొల్లవీధిలో బారా సురేష్ గుండె పోటు తో మరణించాడు ఈయనకు వైఎస్సార్ భీమా రూ2,00,000 లు వర్తింపజేస్తుంది. తక్షణ సహాయం కింద సురేష్ భార్య మంజులకి ఐదు వేలు పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బి.సి.సెల్ అధ్యక్షుడు వాసుపల్లి కొండబాబు, వార్డు మాజీ కౌన్సిలర్ పాసి స్వర్ణలత లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ భీమా మిత్ర పోతిన వెంకట లక్ష్మి, డింగి దుర్గారెడ్డి, ప్రగడ చంటి, సత్తిబాబు, వార్డు వాలంటీర్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఉద్యోగుల సమ్మె విజయవంతం



నర్సీపట్నంలో బ్యాంకు ఉద్యోగుల నిరసనలు

నర్సీపట్నం : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపుమేరకు, బ్యాంక్ ఉద్యోగుల ద్వైపాక్షిక వేతన సవరణ ఒప్పందం ప్రకారం శుక్రవారం నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. గతంలో ఇచ్చిన ఒప్పందం ప్రకారం నవంబర్ 2017తో ముగియటంతో, వేతన సవరణతోపాటు న్యాయమైన 12 డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యోగులు, అధికారులు 10 లక్షల మంది రెండు రోజులు అనగా జనవరి 31 మరియు ఫిబ్రవరి1న సమ్మెలో పాల్గని నిర్ణయించామన్నారు. బ్యాంకు యజమాన్యాల సమాఖ్య (ఐబిఎ) ఉద్యోగులకు అర్ధవంతమైన వేతన సవరణ చేయుటకు సుముఖముగా లేక పోవడం తో బ్యాంకులు నిర్వహణ లాభం పొందుతున్నప్పటికీ, వేలకోట్లు మొండి ఋణాల ఎగవేతదార్లకు కేటాయింపుల వలన నిఖర నష్టాలలోకి బ్యాంకులు నెట్టివేయబడుచున్నవని వారు అవేదన చెందారు. వేతన సవరణకు బ్యాంకుల లాభాలతో ముడిపెట్టడం అన్యాయమని నూతన పెన్షన్ పెంచాలని, బ్యాంకు అధికార్లకు నిర్థిష్ట పని గంటలుండాలని, కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, డిజిటల్ సేవలు, ప్రత్యేక ఏపిపిలు వేల సంఖ్యలో ఏటిఎమ్‌ల ద్వారా సేవలందిస్తుండడం వలన వారానికి 5 రోజుల పనిదినాలను కల్పించాలని, అన్ని శాఖలలో ఒకే పనివేళలు కల్పించాలని, స్పెషల్ ఎలవెన్సును బేసిక్‌లో కలపాలని న్యాయమైన డిమాండ్లతో ఐ.బి.ఎ, గవర్నమెంట్‌కి వ్యతిరేకంగా ఉద్యోగులు అధికార్లు నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యు.ఎఫ్.బి.యు) గొలుగొండ, నర్సీపట్నం స్టేట్ బ్యాంకు అధికారులు ప్రసాద్, రామకృష్ణ, ఇండియన్ బ్యాంక్ సిబ్బంది యూనియన్ బ్యాంక్ సిబ్బంది ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఈనెల 5న వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంను

### ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

కోటవురట్ల : శ్రీపద్మావతి, అలివేలు మంగ సహిత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని సాయినగర్‌లోని స్వామి కల్యాణాన్ని ఫిబ్రవరి 5న వైభవంగా నిర్వహిస్తామన్నారు. శ్రీసాయి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 10 గంటల నుంచి ఈ వేడుక ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో

# విశాఖ అభివృద్ధికి తోడ్పడాలి



విశాఖపట్నం : అధికారులు మరియు నాయకు సమన్వయంతో పనిచేసి విశాఖ నగరాభివృద్ధికి తోడ్పడాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక మరియు యువజనశాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి శ్రీనివాస్) కోరారు. జివియంసి ప్రధాన కార్యాలయపు సమావేశమందిరంలో జిల్లాకలెక్టర్/జివియంసి ప్రత్యేకాధికారి వి.వినయచంద్, జివియంసి కమిషనర్ డా.జి.సృజన విశాఖ నగర పరిధిలోగల శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి లతో కలసి సమావేశము నిర్వహించినారు. మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు సంక్షేమ పథకాల ఫలాలను జివియంసి పరిధిలో అర్హులైన ప్రతి లబ్దిదారునకు అందజేయుటకు గాను జివియంసి అధికారులు మరియు నియోజకవర్గ ఇన్‌ఛార్జులు సమన్వయంతో కృషి చేసి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జివియంసి పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను, ఇంజనీరింగ్ విభాగపు చీఫ్ ఇంజనీరును, పర్యవేక్షక ఇంజనీర్లు అడిగి తెలుసుకున్నారు. పెండింగులోనున్న పలు ఇంజనీరింగు పనులను త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని కోరారు. రాబోయే వేసవి ఎద్దడిని ఎదుర్కోనేందుకు తగు ప్రణాళికతో సిద్ధం కావాలని, ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య విభాగం గూర్చి చర్చిస్తూ, కరోనా వైరస్ పై అప్రమత్తంగా ఉండాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ వారికి సూచించారు. నగరంలో అక్రమ కట్టడాలు, సెల్లార్లు వినియోగం, పుట్‌పాత్‌ల ఆక్రమణ లపై తగుచర్యలు చేపట్టాలని చీఫ్ సిటీప్లానర్ వారిని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులమదరికీ అందేటట్లు యుసిడి సిబ్బందిలో తగు జవాబుదారీతనం పెరిగేటట్లు చూడాలని ప్రాజెక్టు డైరక్టరు వై.శ్రీనివాసరావును ఆదేశించారు. జిల్లాకలెక్టరు మరియు జివియంసి ప్రత్యేకాధికారి మాట్లాడుతూ జివియంసిపరిధిలో గల అన్ని సచివాలయాలను, జోనల్ కమిషనర్లు సందర్శించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించేటట్లు చూడాలని మరియు 4 లేదా 5 సచివాలయాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి సచివాలయాలు అన్ని యు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నవో లేదో తనిఖీ చేయించాలని, కమిషనర్ వారికి సూచించారు. ఇంజనీరింగు పనులన్నియు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. వి.ఎమ్.ఆర్.డి.ఏ ఛైర్మన్ అయిన ద్రోణంరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల అమలు జాబితాలో కొందరిపేర్లు తొలగిపోయినట్లు వస్తున్న వార్తలపై తగు విచారణ చేసి ఎటువంటి అర్హులు కూడా జాబితాలో తొలగిపోకుండా చూడాలని కోరారు. కార్పోరేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ అమలు తీరు తెన్నులను పర్యవేక్షించాలని, స్మార్ట్‌సిటీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. డా.జి.సృజన జివియంసి కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరములో నేటివరకు, జివియంసి పరిధిలో గల 8 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో సుమారుగా 213 కోట్లతో 1132 పనులు మంజూరు చేసామని అందులో 20 కోట్ల విలువైన 270 పనులు పూర్తవ్వగా, 65 కోట్ల విలువైన 221 పనులు వివిధ స్థాయిలో ప్రోగ్రెస్‌లో కలవని, 57 కోట్లు విలువైన 374 పనులు ఇంకనూ ప్రారంభించాలని, 70 కోట్లు విలువైన 268 పనులకు టెండరు పిలవాలని తెలిపారు. సమావేశములో అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్‌నాధ్, గాజువాక శాసనసభ్యులు తిప్పలనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గీతాభవన్‌లో నిర్వహిస్తున్న కోటి కుంకుమార్చనలు



విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్ప నాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా కోటి కుంకు మార్చనలు ఘనంగా నిర్వహిస్తున్నాము. బ్రహ్మశ్రీ అక్కాజ్యోషుల రమేష్ శర్మగారి సార థ్యంలో వైదిక ఆగమ సాంప్రదాయంలో గోపూజ, గణపతి పూజ నిర్వహించి శ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారికి శాస్త్రో క్తంగా కుంకుమార్చనలు నిర్వహి స్తున్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన నిర్వ హించి శ్రీ లలితా సహస్ర నామాన్ని సామూహికంగా ముక్త కంఠంతో పారాయణం చేస్తున్నారు. చేస్తున్న పారా యణం వేద పఠనంలా కొనసాగింది. అనం తరం అమ్మవారికి దూప, దీప, నైవేద్య ములు, మంగళహారతి, మంత్రపుష్పములు భక్తితో సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవా ధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్య క్షులు సి.హెచ్.విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.జగన్ మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.వనజా దేవి, కోశాధికారి జి.వి.ఆర్.ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొ న్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం వితరణ చేయడమైనది.

# సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రతిపాదన

నర్సీపట్నం : సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జలవనరులశాఖ ఏఈ రవికుమార్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆదేశాల మేరకు మాకవరపాలెం మండలం బూరుగుపాలెం ఆనకట్టకు కోటి రూపాయలు, నర్సీపట్నం లక్ష్మీ పురం హైలెవెల్ కాలువకు రూ.30లక్షలు, ఎరకన్నపాలెం ఆన కట్టకు రూ.25లక్షలు, నాతవరం మండలం గన్న వరానికి రూ.35 లక్షలు ఖర్చు చేయాలని ప్రతిపాదించామన్నారు. ఈ నిధులతో కాలువలకు సిమెంట్ లైనింగ్, ఆనకట్టల మరమ్మత్తులు చేపడతామన్నారు.

# రేషన్ కార్డుల్లేని కుటుంబాలను గుర్తించాలి

కోటవురట్ల : రేషన్ కార్డులు లేని కుటుంబాలను గుర్తించాలని తహశీల్దార్ రామారావు సచివాలయ సహాయకులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో సచివాలయ సహాయకులతో సమావేశ మయ్యారు. అర్హత ఉండి కార్డులు లేని వారి జాబితాను వెంటనే సిద్ధం చేయాలన్నారు. సిఎస్‌డిటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు అందక ఇబ్బందులు

గొలుగొండ : లింగంపేటలో ప్రధాన రహదారిలో నివాసం ఉంటున్న ప్రజలకు తాగునీరు అందలేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పైపులకు మరమ్మత్తులు చేయాలని కార్యదర్శికి చెప్పినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ దృష్టికి తీసుకువెళతామని మహిళలు తెలిపారు.

# లేఅవుట్లు వేసి స్థలాలు సిద్ధం చేస్తున్న అధికారులు

నాతవరం : మండలంలో ఉగాది రోజున నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు గ్రామాల్లో లేఅవుట్లు వేసి స్థలాలను సిద్ధం చేస్తున్నారు. నాతవరం మండలంలో మొత్తం 2280 మందిని అర్హులుగా గుర్తించారు. వీరికి అవసరమైన స్థలాల సేకరణ, చదును చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇందుకు ఉపాధి హామీ నిధులను కేటాయించంతో ఇతర చోట్ల నుంచి మట్టిని ట్రాక్టర్ల ద్వారా తెచ్చి నేలను చదును చేస్తున్నారు. ఎక్కడి కక్కడ లేఅవుట్లు వేసి సిద్ధం చేస్తున్నారు.

# ఘనంగా పెదయాతపాలెంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



సబ్బవరం : మండలంలోని ఆరిపాక పంచాయతీ లో పెదయాతపాలెం గ్రామంలో శుక్రవారం శ్రీ అభయాంజ నేయ స్వామి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శ్రీ అభయాంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, తమలపాకులు సింధూరంతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. గ్రామంలోని ప్రజలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి తమ తమ మొక్కులు చెల్లించుకొని దర్శించు కున్నారు. వైసీపీ నేతలు శరగడం రాము ,బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు, శరగడం అప్పలనాయుడు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామిని దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా వైసీపీ నాయకుడు శరగడం రాము మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుని భక్తిభావం పెంపొందిం చుకోవాని ప్రజలను కోరారు. ఈ పూజా కార్యక్రమంలో శరగడం శ్రీనివాస్ శరగడం, కోటేశ్వరరావు, శరగడం సురేష్, పి. అప్పారావు శరగడం వెంకట్రావు, కె వి వి ఎ, నాయుడు, ఆడారి వెంకీ, సరగడం నాగేష్, రాపేటి శివ, కె. చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల అవగాహన ర్యాలీ




పెద్దాపురం : పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శు క్రవారం డాక్టర్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ పక్షోత్సవాలు పులిమేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రతీ ఒక్కరికి కుష్టు వ్యాధి యొక్క లక్షణాలు,నిర్మూలన,తదితర అంశాలు తెలియ జేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీల్లో పాములవాక విద్యార్థులు టాప్



కోటవురట్ల: మండల కేంద్రంలో ప్రభుత్వ హై స్కూల్ యందు మూడు రోజుల నుండి జరుగుతున్న మండల స్థాయిలో క్రీడా దినోత్సవం పోటీల్లో పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాదించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం జరిగిం దని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ తెలిపారు. అండర్-14 బాలురు విభాగంలో కబడ్డీ విన్నర్స్, ఖో ఖో రన్నర్స్, టెన్నికాయిట్ రన్నర్స్, యోగా విన్నర్స్, అలాగే బాలికల విభాగంలో కబడ్డీ విన్నర్స్ టెన్నికాయిట్ విన్నర్స్, యోగా రన్నర్స్ సాదించారని అ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు వి.అచ్యుతరావు, తెలిపారు.

అ విద్యార్థులును పాఠశాల ప్రధానో పాధ్యా యులు కె.రవికుమార్, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీనివాస్, రమణ,నూకరాజు, కుమార్, రామలక్ష్మి, రాము, సుగుణ తదితరలు అభినందించారు.

# వేలాదిమంది విద్యార్థులతో స్పీకర్ తమ్మినేనికి ఘనస్వాగతం పలికిన సిఆర్‌పిఎఫ్



విశాఖపట్నం: పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఉత్తరాంధ్రలో విశాఖనగరంలో పరిపాలన రాజధానిగా ప్రాధాన్యత నిస్తూ భవిష్యత్తు బాలలకు నిర్ణయం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించి అసెంబ్లీ సమావేశాల అనంతరం విమానాశ్రయానికి అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం శుక్రవారం చేరుకున్నారు.

ఈయన రాకను పురస్కరించుకుని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సిఆర్‌పిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం, జిల్లా అధ్యక్షుడు డా.బొడ్డేపల్లి సురేష్‌ల నేతృత్వాన దాదాపు రెండు వేలమంది విద్యార్థినీ, విద్యార్థులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి.శకుంతల, వివిధ పాఠశాలల ప్రతినిధులు స్పీకర్ తమ్మినేనికి నుదుట తిలకం దిద్దారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలతో, వివిధ రకాల గులాబీ పూలను, పుష్ప గుచ్ఛాలను కేరింతలు, చిరునవ్వుల మధ్య అందజేశారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం విద్యార్థులందరితో కరచాలనం చేస్తూ పిల్లల ప్రేమను చూరగొనే ప్రయత్నం చేశారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ బాలల దీవెనలు బ్రహ్మ దీవెనల నానుడిగా వస్తున్న తరుణంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడుడా.గొండు సీతారాం ఆధ్వర్యంలో వేలాది మంది ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొ రేట్ పాఠశాలల విద్యార్థులు స్వాగతం పలకడం చూస్తుంటే బాలల ఆశీస్సులు, మొత్తం విశాఖనగరంపై వున్నాయన్నది నా వ్యక్తిగత వాదనగా భావిస్తున్నా నన్నారు. భావితరాల బాలలకు ఈ మూడు రాజధానులు ఎంతో ఉపయుక్తంగా మారబోతుందన్నారు. అంతేకాకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి పరుగులు బాట పట్టనుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు సీతారాం, డా.బొడ్డేపల్లి సురేష్, బి.శకుంతల, కార్యదర్శులు పి.శేఖర్, డా.ఎం.కల్యాణి, చిన్నతల్లి, కె.సుధ, ధనాల ఉమ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ డిఇ నాయుడుకు ఘనసత్కారం



పరవాడ : హౌసింగ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ ఇంజినీర్ నౌడు కనక వెంకట నరసింహ నాయుడు (ఎన్.కె.వి.ఎస్.నాయుడు)ను శుక్ర వారము పదవి విరమణ సందర్భంగా పరవాడ లో గల వైసిపి కార్యాలయంలో రాష్ట్ర వై ఎస్సార్ పార్టీ సి.ఈ. సి సభ్యులు పయిల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సిరిపురపు అప్పల నాయుడు అయనకు ఘనసత్కారము చేసారు. అనంతరము సిఇసి సభ్యులు శ్రీనువాస్ మాట్లా డుతూ నాయుడు చేసిన కార్యక్రమాలునూ కొనియాడారు. అయన శేషజీవితం అనందంగా ఉండాలనీ పలు వురు అకాక్షిం చారు. చల్లా కనకారావు, కూండ్రపు సీతారామయ్య, జూనియర్ అప్పల నాయుడు, నందవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

## - చండీ హోమంలో పాల్గొన్న ఈవో త్రినాధరావు - ఛైర్మెన్ ఐ.వి.రోహిత్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల, మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహిం చారు. 11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమా లను ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ ఆద్వర్యంలో చల్లపల్లి ప్రసాద్ శర్మ, కొంపెల్ల మూర్తి, కూచిబొట్ల ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామ స్థులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వా దములు అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదములు అందజేశారు.

# నేటి నుంచి ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ



సమీక్షలో మాట్లాడుతున్న ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు

**నాతవరం ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు**

నాతవరం : ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇంటికే పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీ శ్వరరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఒక టవ తేదీనే అందరికీ పింఛన్ల నగదు పంపిణీ చేయాలన్నారు. వాలంటీర్లు అంతా తమకు అప్పగించిన 50 కుటుంబాల్లో ఉన్న పింఛన్ దారులకు ఇంటికి వెళ్లి నగదు ఇవ్వా లన్నారు. ఈ విష యంలో పింఛన్ దారుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్ప వన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిఒ కె.నానాజీ, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించిన ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి.నరసింహారావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో గురువారం ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి.నరసింహారావు కుమారుడు వివా హం అయిన సంద ర్భంగా వధూ వరులతో పాటుగా ప్రముఖ ప్రవ చన కర్త, మహా సహస్రా వధాని గరికపాటి. నరసింహారావు కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వార్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆయనకు వేదపండితులు వేద ఆశీర్వ చనములు చేయగా ఈవో త్రినాథరావు స్వామివారి ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనకాపల్లి ప్రసాద్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ తది తరులు పాల్గొన్నారు.

# భారీ కేడ్స్ ను ఏర్పాటు చేయాలని వినతి



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్దానిన పెద్ద రావిచెట్టు సెంటర్ నందు జిల్లా పరిషత్ పాఠశాల,మరియు చేపల మార్కెట్ మరియు రైల్వేస్టేషన్ రోడ్డులో నిత్యం రద్దీ వలన పాదచారులకు, రోజు స్కూల్ కి వెళ్లే పిల్లలకు ప్రమాదకరంగా ఆ ప్రాంతం ఉన్నది కావున ఈ సెంటర్ నందు పోలీసు వారు భారీ కేడ్స్ ను ఏర్పాటు చెయ్యాలని అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్ కు అన్నవరం తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండారు. రాంబాబు, రాజాల.చిట్టిబాబు, సరమర్ల.మధుబాబు, బండారు.సురేష్,బర్ల. అప్పారావు,పంచదార్ల. సత్తిబాబు,నక్కా.రాజు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## గొలుగొండ ఎస్సై నారాయణరావు


మాట్లాడుతున్న గొలుగొండ ఎస్సై నారాయణరావు

గొలుగొండ : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గొలుగొండ ఎస్సై నారాయణరావు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. సోషల్ మీడియాలో ఎవరి పైన కూడా అసత్య ప్రచారం చేయరాదన్నారు. మహిళలను కించపరుస్తూ వారి అనుమతి లేకుండా వారి ఫోటోలను వాట్సాప్ గ్రూపులో, ఫేస్ బుక్, ట్విట్టర్‌లో ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వారి మనోభావాలు దెబ్బతినేలా వాట్సాప్ గ్రూపులో ప్రచారం చేయరాదన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగానికి సంబంధించి ప్రతి నిత్యం ఎన్నో రకాల ఫోన్లు, మెసేజ్‌ల రూపంలో మోసగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులు నిత్యం తమ వినియోగదారులను అప్రమత్తం చేస్తూనే ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ చిన్న చిన్న పొరపాట్లు, అత్యాశ కారణంగా మోసాలకు గురి అవుతున్నారని తెలిపారు. ఆన్‌లైన్ మోసానికి ప్రధాన కారణం అవగాహన లేకపోవడంతో పాటు అపరిచితులను గుడ్డిగా నమ్మడమేనన్నారు. పెరిగిపోతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సులభంగా డబ్బు సంపాదించడానికి సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలకు పాల్పడుతున్నారని, సామాజిక మాధ్యమాల ద్వారా, మెసేజ్‌ల రూపంలో, ఫోన్ కాల్స్ రూపంలో మన వివరాలు తెలుసుకొని మన బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు లాగేస్తున్నారన్నారు. ముఖ్యంగా ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్స్ అప్ లాంటి వాటిలో అపరిచిత వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ స్నేహం చేయవద్దని, అది ఎన్నో రకాల అనర్ధాలకు దారి తీస్తుందని ఆయన హెచ్చరించారు. ఒటిపిలు, పాస్ వర్డులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని, సోషల్ మీడియాలో మహిళలను, విద్యార్థులను వేధించినా, దూషించినా సైబర్ క్రైమ్ కిందికే వస్తుందని తెలిపారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసగిస్తున్నారని అలాంటి వారి బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## వియ్యపు చిన్నా కు
# ప్రశంసల జల్లు



పరవాడ: విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంనకు జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ సెక్రటరీ వియ్యపు చిన్నా ని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ వర్క్ షాప్ మీటింగ్ కి ఎంపిక చేసారు.ఈవర్క్ షాపు మీటింగ్ లో శుక్రవారము వియ్యపుచిన్నా పలుఅంశాలుపై మాట్లాడారు. అనంతరము మాజీ ముఖ్య మంత్రివర్యులు చంద్రబాబు, లోకేష్ బాబు కలిసి చిన్నాకు ప్రశంసలు జల్లు కురిపించారు.

# ఫిబ్రవరి 2న శ్రీ పసలమ్మ తల్లి అమ్మ వారి 25వ తీర్థ మహోత్సవం

సబ్బవరం : మండలంలోని అసకపల్లి పంచా యతీలో సున్నం బట్టిలు గ్రామంలో వెలసి యున్న శ్రీ శ్రీ పసలమ్మ తల్లి అమ్మవారి 25వ తీర్థ మహోత్సవం ఫిబ్రవరి 2 వ తేదీన ఆదివారం అతి వైభవంగా జరుపబడును అని ఆర్ఇసిఎస్ వైస్ చైర్మన్ కాపుశెట్టి శేషుబాబు, మాజీ సర్పంచ్ కాపుశెట్టి దేముడమ్మ శుక్రవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి ధూప దీప నైవేద్యములతో ప్రత్యేక పూజలు జరుగును, అనంతరం చిడతలు, తప్పెడుగుళ్ళు, భజనలు , కోయ డాన్సులు, భారీ మందుగుండు సామగ్రితో అతి వైభవంగా తీర్థ మహోత్సవం జరుగునని తెలిపారు , అదే రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఈటీవీ మాటీవీ విన్నర్స్ హట్ స్టెప్పర్స్, విశాఖ వారిచే డాన్స మస్తీ మెగా డాన్స్ షో అను సంస్కృత కార్యక్రమం నిర్వహించబడును అని తెలిపారు.

కావున చుట్టుపక్క గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని కోరారు.

# అవినీతికి తావు లేకుండా నిజాయితీగా పని చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ రామారావు

కోటవురట్ల : ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అవినీతికి తావు లేకుండా నిజాయితీగా పని చేయాలని జైభారత్ స్వచ్ఛంధ సంస్థ పిలుపునిచ్చింది. శుక్రవారం కోటవురట్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆ సంస్థ రూపొందించిన లంచం ఎందుకు అని గోడ పత్రికను తహశీల్దార్ రామారావు, సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణ, సంస్థ ప్రతినిధి మైలపల్లి త్రిమూర్తులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సంస్థ మంచి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జైభారత్ సంస్థ ఉద్యోగులు మార్పు రావాలని చేస్తున్న మంచి కార్యక్రమ మన్నారు. జైభారత్ సంస్థ ఉపాధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ అవినీతి రహిత పాలనకు అన్ని వర్గాల వారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

## 7వ అదనపు జిల్లా జడ్జి అర్.జె.విశ్వనాథం



పెద్దాపురం : ఫిబ్రవరి 8 న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ రాజీ పడే కేసుల పరిష్కరించి జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని 7వ అదనపు జిల్లా జడ్జి అర్. జె విశ్వనాథం తెలిపారు. శుక్రవారం పెద్దాపురం కోర్టు ఆవరణలో గల బార్ అసోసియేషన్ భవనంలో పెద్దాపురం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ అధ్యక్షతన పోలీసు,ఎక్సయిజ్, తదితరశాఖల అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లతో ఫిబ్రవరి 8న జరిగే లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 7వ అదనపు జిల్లా జడ్జి ఆర్.జె.విశ్వనాథం పాల్గొని మాట్లాడుతూ రాబోయే జాతీయ లోక్ అదాలత్ లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎక్కువ కేసుల పరిష్కారం నిమిత్తం ఆయా పోలీసు స్టేషన్ పరిధిలోను, ఎక్సయిజ్ పరిధిలోను రాజీ యోగ్యమైన కేసులు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఇరు వర్గాలు సంతోషంతో జీవించేలా కేసుల పరిష్కారానికి న్యాయవాదులు అధికారులు కృషి చేయాలని కోరారు. కేసుల పరిష్కారానికి ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించడానికట అందరి కృషి అవసరమని అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పెద్దాపురం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు కక్షిదారులకు జాతీయ లోక్ అదాలత్ యొక్క ఆవశ్యకతను తెలియజేసి ఎక్కువ కేసుల పరిష్కారానికి వారికి అవగాహన కల్పించి లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.



పోలీసు అధికారులు గత జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారానికి శ్రద్ధ వహించారని,అదే స్ఫూర్తితో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి సి.హెచ్ సునందమ్మ, అదనపు జె.ఎఫ్.సి మేజిస్ట్రేట్ జ్యోష్ణదేవి,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేదుల సుబ్రహ్మణ్యం, ఏజిపి జి.సత్యనారాయణ, ఏపీపీలు వి.అశోక్ కుమార్, ఎన్వీఎస్ మూర్తి, పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, ఎక్సయిజ్, పోలీసు అధికారులు, న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఇంటక్' నేత డా కె.ఎస్.మోహన్‌కుమార్ మృతి

**-సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు**

**-ఆయన సేవలు కార్మికలోకం మరువలేనివి**

**-ఇంటక్ జిల్లా ప్రధానకార్యదర్శి నాగభూషణం**



గాజువాక: సీనియర్ ఇంటక్ నేత, ఆంధ్రప్రదేశ్ 'ఇంటక్' కమిటీ ఛీఫ్ వైస్ ప్రెసిడెంట్ డా కె.ఎస్.మోహన్ కుమార్ శుక్రవారం మృతి చెందారు. ఆయన వయస్సు 73 సంవత్సరములు. 1952 సం.లో తొలి సాధారణ ఎన్నికలనాటికి, ద్విసభ్య నియోజక వర్గంగా వున్న రాజమండ్రి లోక్ సభ స్థానం నుండి భారత కమ్యూనిస్ట్ పార్టీ పక్షాన ఎన్నికైన కానేటి మోహనరావు కుమారుడు డా. మోహన్ కుమార్. సుప్రసిద్ధ కమ్యూనిస్ట్ నేత అయిన తండ్రి ప్రభావంతో యువకునిగా వామపక్ష భావాలతో ఎదిగిన డా మోహన్ కుమార్, కొన్నాళ్ళు శ్రీకాకుళం నక్సలైట్ ఉద్యమంవైపు మళ్ళారు. అయినా తొందరగానే ఆ ఉద్యమానికి దూరంగా జరిగి ఆంధ్ర వైద్య కళాశాలలో వైద్య విద్యనభ్యసించారు. అనంతరం హిందుస్థాన్ షిప్‌యార్డు వైద్య విభాగంలో చేరి డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ద్రోణంరాజు సత్యన్నారాయణ ముఖ్య అనుచరులలో ఒకరిగా ఆ సంస్థలో కాంగ్రెస్, ఇంటక్‌ల అభివృద్ధికి కృషిచేశారు. సీనియర్ ఇంటక్ నేతలైన పల్లా సింహాచలం, కలిదిండి సీతారామరాజుల సాహచర్యంలో కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారు. హిందుస్థాన్ షిప్‌యార్డులో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశాక, విశాఖనగర జిల్లా ఇంటక్ కమిటీలకు చాలాకాలం పాటు అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించారు. అఖిల భారత 'ఇంటక్' అధ్యక్షులు డా జి.సంజీవరెడ్డికి అత్యంత సన్నిహితునిగా పేరుతెచ్చుకుని, సమగ్ర ఆంధ్రప్రదేశ్ 'ఇంటక్' శాఖకు ఉపాధ్య క్షునిగా, జాతీయ శాఖలో కార్యవర్గ సభ్యునిగా ఎదిగారు. స్వత హాగా మంచి సాహిత్యవేత్త. విశాఖలోని అనేక పరి శ్రమలు, సంస్థలలో ఉద్యోగుల, కార్మికుల సమస్యలు డా సంజీవరెడ్డి సహకారంతో పరిష్కరించడంలో సఫలీ కృతులైనారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'శ్రమశక్తి' అవార్డుతో సత్కరించింది. ఆయన భార్య మాధవి సుహా సిని సీనియర్ ఫైనాన్స్ మేనేజర్‌గా హెచ్.పి.సి.ఎల్.లో పని చేశారు. కుమార్తె ఐ.పి.ఎస్. అధికారిణి, హైదరాబాద్ సి.ఆర్.పి.ఎఫ్‌లో ఐ.జి.గా విధులు నిర్వహిస్తున్నారు.

కుమారుడు కువైట్‌లో ఇంజనీర్. ఆయన అంత్యక్రియలు శనివారం సాయంత్రం విశాఖపట్నం మురళీనగర్‌లో జరుగు తాయి. డా మోహన్ కుమార్ మృతిపట్ల అఖిలభారత ఇంటక్ అధ్యక్షుడు డా.జి.సంజీవరెడ్డి, జాతీయ కమిటీ కార్యదర్శి మంత్రి రాజశేఖర్, సీనియర్ నేతలు కె.ఈశ్వర రావు, గడసాల అప్పారావు, పారుపూడి రవి, బి.శ్రీనివాసరెడ్డి, భోగవిల్లి నాగభూషణం, జిల్లా యూత్ ఇంటక్ అధ్యక్షుడు గోవిందరావులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# ఉపాధి అందించే నైపుణ్యాలు యువత కలిగి ఉండాలి

## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్రా యూనివర్శిటీ : ఉపాధి అవకాశాలను అందించే నైపుణ్యాలను యువత కలిగి ఉండాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌అన్నారు. శుక్రవారం ఏయూ న్యాయ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన ఐదు రోజుల సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న శాస్త్ర రంగాలలో ఉన్నతంగా రాణించాలని సూచించారు. భాష నైపు ణ్యాలు నేటి తరం ప్రజలకు ఎంతో అవసర మన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనలో భావ నైపు ణ్యాలు కీలకంగా మారుతున్నాయన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర అద్యక్షత వహించారు. పేస్లస్‌మెంట్ అధికారి కె.సీతా మాణిక్యం మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలకు నిరంతరం చేపడతామన్నారు. సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం నిర్వహించిన విధానాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ఆచార్య డి.ఎస్ ప్రకాష రావు, ఆచార్య మధుసూధన రావు, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య నిర్మల, ఆచార్య రాజ్యలక్ష్మి, డాక్టర్ పల్లవి, డాక్టర్ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్‌ను కళాశాల తరపున సత్కరించారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.

# పదవీ విరమణ సత్కారం



ఆంధ్ర యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయం వీసీ కార్యాలయంలో సేవలందిస్తూ పదవీ విరమణ చేసిన ఎన్.వి.ఎన్ శర్మను ఏయూ ఉద్యోగుల సంఘం నాయకులు సత్కరించారు. శుక్రవారం ఉదయం ఏయూ రంజని అతిథిగృహంలో జరిగిన కార్య క్రమంలో శర్మను ఉద్యోగుల సంఘం అద్యక్షులు డాక్టర్ జి.రవి కుమార్ సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. విశ్వవిద్యా లయంలో నిస్వార్ధంగా, పారదర్శకంగా సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యో గుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో సిఏఏపై రివ్యూ సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో శుక్రవారం సిఏఏ గురించి రివ్యూ సమావేశం జరిగింది. నగర అధ్యక్షులు వి.రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సిఏఏ పై అవగాహన కల్పించేందుకు జన జాగరణ అభియాన్ లో భాగంగా ఈనెల 4వ తారీఖు నుండి గృహ సంపర్క కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సిఏఏ గురించి వివరిస్తున్నామని, సిఏఏ కు మద్దతుగా మిస్డ్ కాల్స్ కూడా ప్రజలందరిచేత చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్థాగత ప్రధాన క్రార్యదర్శి ఎన్.మధుకర్, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, పైడి వేణుగోపాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.నారాయణరావు, ఎస్‌విఎస్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సాంకేతిక సదస్సు




ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఏ టు డే నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ శుక్రవారం ముగిసింది. ముగింపు సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య జి.వి శివ క్రిష్ణారావు, మహిళా ఇంజనీరింగ్ కళాశాల విభాగాధిపతి కె.చంద్ర శేఖర్, కన్వీనర్ టి.ఆర్ జ్యోత్స్న తదితరులు ప్రసంగించారు.

## విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ అందజేత

భీమునిపట్నం: భీమిలి మండలంలోని తాటితూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కు పల్లంటి వెంకటేశ్వరరావు తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పల్లంటి శ్యామ్ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేసారు. పరీక్ష ప్లాంక్ , పెన్నులు, పెన్సిల్, స్కేల్,పౌచ్ తదితర మెటీరియల్ ను పంపిణీ చేశారు. అంతేకాకుండా పాఠశాల మైదానంలో రూ. ఏబైవేలు తో పెట్రోమాస్ లైట్ ను వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.మెహ్రా మాట్లాడుతూ దాతలు ఇచ్చిన మెటీరియల్ ను చదివి మంచిగ్రేడ్ తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు వెంకట ఈశ్వరరావు , ఎస్.జి టి ఉపాధ్యాయులు ప్రసాదరావు, టి.ఎస్.వి ప్రసాదరావు,సత్యనారాయణ, మురళీధర్, కిషోర్,అప్పలనాయుడు, శేఖర్, సునీత, సత్యవతి,ప్రభావతి,కామేశ్వరి, విజయ తదితరులు పాల్గొన్నారు.

### దివిస్ వారు స్టీల్ వాటర్ బాటిల్స్ పదవ తరగతి స్టడీ

## మెటీరియల్ అందజేత

భీమునిపట్నం: స్థానిక 18 వ వార్డ్ మున్సిపల్ హైస్కూల్ లో దివిస్ వారు స్టీల్ వాటర్ బాటిల్స్ పదవ తరగతి స్టడీ మెటీరియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టి సింహాచలం శుక్రవారం విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో భయం అన్సారీ సుజాత కుమారి అట్లాడ. శ్రీనివాసరావు,ఆల్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వైరెస్ వదంతులు నమ్మవద్దు

### జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.రాఘవేంద్రరావు



కాకినాడ: కాకినాడలో కరోనా వైరెస్ అలర్ట్ చాలావేగంగా వ్యాపిస్తుందని జీజీహెచ్‌లో 10 కేసులు నమోదయ్యాయని , నలుగుకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని సోషల్ మీడియా మీడియా( వాట్సాప్) ద్వారా తప్పుడు వార్తను ప్రచారం చేస్తున్నారని వీటిని నమ్మవద్దని జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎం.రాఘవేంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎటువంటి కరోనా కేసులు నమోదు కాలేదని,చేరలేదన్నారు.ఇటువంటి అసత్యప్రచారాలను ఎవరు నమ్మరాదన్నారు.జీజీహెచ్‌లో నేవెల్ కరోనా వైరస్ ఐసోలేషన్ వార్డులో నాలుగు పడకలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవార్డులో వెంటిలేటర్స్‌తో పాటు కిట్స్, మందులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అసత్య వార్తలపై ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

## 6 లక్షల రూపాయల వ్యయంతో డిజిటల్ ఎవల్యూషన్ సెంటర్ నిర్మాణం

### జిల్లా కలక్టర్ డి.మురళీథర్ రెడ్డి

కాకినాడ : రంగరాయ పారా క్లినికల్ సెంటర్ లో ప్రముఖ ఎన్ఆర్ఐ కరుటూరి చక్రవర్తి తన తండ్రి పేరు మీదుగా రూ.56 లక్షల వ్యయంతో నిర్మించనున్న డిజిటల్ ఎవల్యూషన్ సెంటర్ కు శుక్రవారం నాడు జిల్లా కలక్టర్ డి.మురళీథర్ రెడ్డి శంఖుస్తాపన చేసారు.

ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు ప్రోత్సహంతో ప్రముఖ ఎన్ఆర్ఐ కరుటూరి చక్రవర్తి తన తండ్రి పేరు మీదుగా ఈ భవనాన్ని నిర్మించడం శుభపరిణామం అన్నారు. ఈ భవనాన్ని జి ప్లస్ టు విధానంలో నిర్మించనున్నట్లు కలక్టర్ తెలిపారు.

## కరోనా వైరస్ పై అప్రమత్తము

### వీ టీమ్ ఛైర్మన్ వీరుమామ పిలుపు




విశాఖపట్నం : ప్రపంచ దేశాల్ని భయబ్రాఅంథులకు గురిచేస్తున్న కరోనా వైరస్ భారత దేశంలో కూడా అడుగులోఎత్తిన తరుణంలో ప్రతిఒక్కరు అప్రమత్తముగా ఉండటం మంచిదని ,ఎందుకంటే ఈ వైరస్ గాలిద్వారా సంక్రమించేది కనుక ప్రతిఒక్కరు నోటి మాస్క్ ధరించడం ద్వారా చాలా వరకు ఈ వైరస్ కు గురి కాకుండా బయట పడవొచ్చని , ఈ వైరస్ తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం వలన ప్రతి ఒక్కరు అవగాహన తో అప్రమత్తముగా ఉండాలని ,అలాగే ఎప్పుడు చేతులు శుబ్రపరుచుకుంటూ ,జాగ్రత్త విహిస్తే అందరు బాగుంటారని వీ టీమ్ చైర్మన్ వీరుమామ పిలుపు ఇచ్చారు,రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడ్తామని తెలిపారు.

# బంగారు దొంగ అరెస్ట్



కాకినాడ : చెడు వ్యసనాలకులోనై దొంగతనాలు వృత్తిగా చేసుకుని బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 45 కాసులు (360 గ్రాములు )బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అద్నాం నయిమ్ అస్మి వెల్లడించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.రాజోలు మండలం శివకోడుపాలెంకు చెందిన యల్లమిల్లి వెంకటరమణ,అలియాస్ కిషోర్,అలియాస్ గాబ్రియేల్ ( 43 )జిల్లాలో పలుప్రాంతాల్లో ఒంటరిగా ఉన్న మహిళలు ఇంటికి వెళ్లి తాను ఎలక్ట్రికల్ లైన్ మెన్ అని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అని చెప్పి మంగళసూత్రం మధ్య ఉండే నల్లపూస అడిగి మోసపూరితంగా బంగారు ఆభరణాలు దొంగిలించేవాడని,ఈవిధంగా 17 దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. ఇతనిపై వివిధ పోలీసు స్టేషన్లలో 18 కేసులు నమోదయ్యాయని అన్నారు.

సిరిపల్లి సెంటర్‌లో శుక్రవారం అనుమానస్పదంగా తిరుగుతుంటే అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన దొంగతనాలు ఒప్పుకున్నాడని తెలిపారు.ఒక బైక్ కూడా స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

కార్యక్రమంలో అమలాపురం డిఎస్పీ షేక్ మాసూమ్ బాషా, అమలాపురం రూరల్ సిఐ. ఆర్. భీమ రాజు, అయినవిల్లి ఎస్సై జీ. వెంకటేశ్వరరావు, క్రైమ్ ఏ ఎస్సై బాలక్రిష్ణ, ఎస్బీడీఎస్పీలు అంబికా ప్రసాద్, మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రథ సప్తమి ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



శ్రీకాకుళం : రథ సప్తమికి ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. రథ సప్తమి వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె నివాస్, జిల్లా పోలీసు సూపరింటిండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి శుక్ర వారం పరిశీలించారు. క్యూ లైన్ల ఏర్పాటు, వచ్చే భక్తులకు సౌకర్యాలు, పార్కింగు తదితర ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులు ఆలయ పరిసరాల్లోకి రావడం, స్వామి వారిని సందర్శించుకుని బయటకు వెళ్ళడం వరకు జరిగే ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ భక్తులు ప్రశాంతంగా దైవ దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తిశ్రద్ధలతో దైవదర్శనం కలిగే విధంగ ఉండాలనే ఏర్పాట్లు చేపట్టామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన రథ సప్తమి కార్యక్రమం ఉండగా శుక్ర వారం అర్ధరాత్రి నుండి రథ సప్తమి పూజా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని అన్నారు. అర్ధ రాత్రి నుండే భక్తుల తాకిడి ప్రారంభం అవుతుందని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉంటాయని చెప్పారు. విఐపి, 5 వందల రూపాయల టికెట్, వంద రూపాయల టికెట్, విరాళాలు అందించిన కుటుంబాలు, ఉచిత దర్శనం లైన్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రధాన ద్వారం వద్ద నుండే వి.ఐ.పి, 5 వందలు, వందల రూపాయలు, విరాళాలు అందించిన వారి దర్శనానికి క్యూ లైన్లు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 5 వందలు, వంద రూపాయల టికెట్లు క్యూ లైన్ లోనే విక్రయాలు చేస్తారని చెప్పారు. ఉచిత దర్శనంకు వచ్చే భక్తులకు అరసవల్లి తోట నుండి పుష్కరిణి గుండా క్యూ లైను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉచిత లైన్లలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. తాగునీరు, పులిహోర ప్యాకెట్లు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పంపిణీ జరుగుతుందని వివరించారు. పార్కింగ్, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పోలీసు శాఖ సమన్వయం చేస్తుందని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అందుకు భక్తులు సహకారం అందించాలని కోరారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఐదు వైద్య శిబిరాలు ఉంటాయని అందులో రెండు గుడి లోపల ఉంటాయని, మూడు బయట ఉంటాయని చెప్పారు. అగ్నిమాపక శాఖ రిస్క్యూ బోటు, గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఇపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు.

పోలీసు సూపరింటిండెంట్ ఆర్.ఎన్.అమ్మిరెడ్డి మాట్లాడుతూ శుక్ర వారం నుండి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాధారణ భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు కంట్రోల్ రూంకు అనుసంధానంకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ ప్రధాన అధికారి సుజాత, ఆలయ ఇఓ వి.హరి సూర్య ప్రకాష్, సహాయ కమీషనర్ కె.భద్రాజి, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, డిఎస్పీలు డిఎస్ఆర్విఎస్ఎన్ మూర్తి, ఫల్గుణరావు, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.గీతాదేవి, జలవనరుల శాఖ డిఇ గనిరాజు, అగ్నిమాపక శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

### అప్పన్నను దర్శించుకున్న

## ఆర్‌టీఐ కమిషనర్ అయలపురం రాజా

సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని ఆర్‌టీాఐ కమిషనర్ అయలపురం రాజా శుక్రవారం నాడు దర్శించుకున్నారు చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా . అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.



## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తునందిస్తా

- క్షేత్రస్థాయిలో ప్రమాదాల నివారణకు కృషి
- ఏపి ఈపిడిసిఎల్ డైరెక్టర్‌గా రమేష్ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా బి.రమేష్ ప్రసాద్ శుక్రవారం సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఏపి ఈపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నిర్వహించిన బి.రమేష్ ప్రసాద్‌ను సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రమేష్ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సంస్థలో అతి కీలకమైన ఆపరేషన్స్ డైరెక్టర్ పదవిలో నియమించిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి, విద్యుత్తు శాఖా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఇంధనశాఖ కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్, సంస్థ సిఎండి ఎస్.నాగలక్ష్మి, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

వినియోగదారులకు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్తును అందించడమే తన ధ్యేయమన్నారు. అదే విధంగా వ్యవసాయానికి పగటిపూట 9 గంటల నిరంతరాయంగా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ఉండేందుకు అవసరమైన ముందస్తు చర్యలు అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. సంస్థలో తనకున్న సుదీర్ఘ అనుభవంతో అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకొంటు వినియోగదారులకు అత్యుత్తమ సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ ప్రసాద్‌కి వివిధ యూనియన్ల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పుష్పగుచ్చాలతో, శాలువాలతో సత్కరించారు.

# మళ్లీ 'సూపర్' భారత్



న్యూజిల్యాండ్‌తో ఉత్కంఠగా సాగిన నాల్గొవ టీ20 మ్యాచ్‌లో భారత్ గెలుపొందింది. వెల్లింగ్టన్ వేదికగా జరిగిన నాల్గొవ టీ20 మ్యాచ్ మొదట టై గా ముగిసింది. టాస్ గెలిచిన న్యూజిల్యాండ్ బౌలింగ్‌ను ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్ చేపట్టిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది.

హైదరాబాద్: న్యూజిల్యాండ్‌తో ఉత్కంఠగా సాగిన నాల్గొవ టీ20 మ్యాచ్‌లో భారత్ గెలుపొందింది. వెల్లింగ్టన్ వేదికగా జరిగిన నాల్గొవ టీ20 మ్యాచ్ మొదట టై గా ముగిసింది. టాస్ గెలిచిన న్యూజిల్యాండ్ బౌలింగ్‌ను ఎంచుకోవడంతో తొలుత బ్యాటింగ్ చేపట్టిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. అనంతరం 166 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి సరిగ్గా 165 పరుగులు చేసింది. మరోసారి మ్యాచ్ టై గా ముగిసింది. దీంతో సూపర్ ఓవర్ నిర్వహించారు.

సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ వికెట్ నష్టానికి 13 పరుగులు చేసింది. 14 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మరో బంతి మిగిలి ఉండగానే విజయాన్ని చేజిక్కించుకుంది. కేఎల్.రాహుల్ మొదటి బాల్‌ను సిక్స్.. రెండో బాల్ ఫోర్‌గా మలచి.. మూడో బాల్‌కు ఔట్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ కోహ్లీ తదుపరి రెండు బంతులు ఆడి రెండు పరుగులు, బౌండరి బాది విక్టరీని ఖాయం చేశాడు.

### బ్రయింట్ అకాలమృతికి

## అభిమానుల సంతాపం



అమలాపురం : శుక్రవారం ఉదయం 8 గంటలకు అమలాపురం జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో కె.జి.కె. మెమోరియల్ వ్యాయామ కళాశాల, సూర్య వాకర్స్ క్లబ్, కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్, బాస్కెట్ బాల్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు కోబి బ్రయింట్, ఆయన కుమార్తె ఇటీవల అమెరికాలో జరిగిన విమాన ప్రమాదంలో మరణించడం పట్ల జాతీయ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు కుడుపూడి సూర్యనారాయణరావు అధ్యక్షతన సంతాపం వ్యక్తం చేసారు. ముందుగా బ్రయింట్ చిత్రపటానికి సూర్యనారాయణరావు పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరావు మాట్లాడుతూ ప్రపంచ దిగ్గజ బాస్కెట్ బాల్ ప్లేయర్ బ్రయింట్ అని ఆయన మృతి వర్ధమాన బాస్కెట్ బాల్ ప్రపంచానికి తీరనిలోటని అన్నారు. విమాన ప్రమాదంలో బ్రయింట్ మరణించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేసారు. ఒలింపిక్‌లో గోల్డెన్ స్టార్‌గా ఎదిగారని ఆయన అన్నారు. కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చీకురుమెల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆల్‌టైం గ్రేట్ ప్లేయర్‌గా, విలువైన ఆటగాడిగా యుఎస్ఏలో లేఖర్స్ క్లబ్‌కు జీవిత కాలం సూపర్ ప్లేయర్‌గా నిలదొక్కుకున్నారని, ఆస్కార్ అవార్డుగ్రహీత అకాల మరణం క్రీడా ప్రపంచాన్ని దు:ఖసాగరంలో ముంచిందన్నారు.

# వేద పరిరక్షణే ధ్యేయం

- ధర్మపరిరక్షణకు పీఠం కట్టుబడి ఉంది
- వేధ ధ్వని ప్రతిధ్వనించిన ప్రాంతం సుభిక్షమవుతుంది
- విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీచరణులు, స్వాత్మానందేంద్ర
- పీఠం వార్షికోత్సవాల్లో భాగంగా రెండో రోజు శాస్త్ర మహాసభ



విశాఖపట్నం : వేద పరిరక్షణే ధ్యేయంగా విశాఖ శారదాపీఠం శాస్త్ర మహాసభలకు శ్రీకారం చుట్టింది. రెండు రోజుల పాటు సాగే ఈ శాస్త్ర సభలకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులతో పాటు పండిత ప్రముఖులు హాజరయ్యారు. వేద శాస్త్రంలో భాగమైన తర్కము, మీమాంస, వ్యాకరణం ఇత్యాది అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా పండితులను ఉద్దేశించి విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర మాట్లాడుతూ హైందవ ధర్మ శాస్త్రాల పరిరక్షణకు విశాఖ శారదాపీఠం కట్టుబడి ఉందన్నారు.

పీఠం వార్షికోత్సవాల్లో భాగంగా శాస్త్ర సభలను నిర్వహించడం సాంప్రదాయంగా పాటిస్తున్నామని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన శాస్త్ర పండితునికి స్వర్ణ కంకణధారణతో సత్కరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వేద ధ్వని ప్రతిధ్వనించిన ప్రాంతం సుభిక్షంగా ఉంటుందన్నారు. వేదాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను హిందూ ధార్మిక సంస్థలన్నీ చేపట్టాలని సూచించారు. శాస్త్ర మహాసభల ప్రారంభోత్సవంలో శాస్త్ర మహాపండితులు మణిద్రావిడ శాస్త్రి, కృష్ణమూర్తి శాస్త్రి, చిర్రా శ్రీరామశర్మ, అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్ కృష్ణ శర్మ, పాల్గొన్నారు



విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల్లో రెండో రోజు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, ఉత్తర పీఠాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి మహాస్వాములు గురువందనంతో కార్యక్రమాలను ప్రారంభించారు.

పీఠంలో నెలకొన్న అనుష్ఠాన దేవతలను దర్శించి, జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన శ్రీనివాస చతుర్వేద హవనంలో పాల్గొన్నారు. శారదా పీఠం చేపట్టిన రాజశ్యామల యాగాన్ని పర్యవేక్షించారు. స్వామిజీతోపాటు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.





## అన్నమయ్య సంకీర్తనా సౌరభం

విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్థానికులను అలరించాయి. సుప్రసిద్ధ గాయనీ గాయకులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. అన్నమయ్య సంకీర్తనా సౌరభాన్ని చాటేలా గేయాలను ఆలపించారు. ప్రముఖ గాయకులు సునీత, నేమాని పార్థసారథి, సత్య యామిని, శరత్ సంతోష్, జ్యోశ్యభట్ల రాజశేఖర్ ఆలపించిన సంకీర్తనలతో సభా ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది. యువ గాయకులు తమ గాత్ర మాధుర్యంతో వీనులవిందు చేశారు. టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులతో పాటు మంత్రులు అవంతి శ్రీనివాస్, వెల్లంపల్లి శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యేలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. శుక్రవారం సాయంత్రం పీఠం ప్రాంగణానికి చేరుకుని శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఆశీస్సులు గైకొన్నారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ వెంట ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వీఎంఆర్ డీఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శారదాపీఠంలో నూతనంగా చంద్రమౌళీశ్వరుని ఆలయ నిర్మాణం



విశాఖ శారదా పీఠం ప్రాంగణంలో నూతనంగా మరో ఆలయాన్ని నిర్మించారు. పీఠం అనుష్ఠాన దైవంగా పూజలందుకుంటున్న చంద్రమౌళీశ్వర స్వామిని కొత్తగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టించారు. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠ ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర మహాస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. వేడుకగా సాగిన ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ప్రతిష్ఠాపన సందర్భంగా పండితులు వేద పారాయణ నిర్వహించారు. చంద్రమౌళీశ్వరుడిని వేద స్వరూపుడిగా వేదాలు ఘోషిస్తున్నాయని శ్రీచరణులు ఈ సందర్భంగా చెప్పారు. శారదాపీఠం భక్తులు చంద్రమౌళీశ్వరునికి జయజయధ్వానాలు పలికారు.

---

## అపోలో వైద్యుల
# అద్భుత చికిత్స

### విజయవంతంగా కాలేయ మార్పిడి




విశాఖపట్నం : అవయవ మార్పిడి బృందం 30వ కాలేయ మార్పిడి విజయవంతంగా నిర్వహించింది. విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రిలోని వైద్యుల బృందం 30 అత్యంత ఆవశ్యకమైన మరియు సంక్లిష్ట కాలేయ మార్పిడిని విజయవంతంగా నిర్వహించారు. అపోలో ఆసుపత్రి డాక్టర్ సమీ మరియు అపోలో ఆసుపత్రుల ముఖ్య కాలేయ మార్పిడి నిపుణులు డాక్టర్ మనీష్ వర్మ శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంగా డాక్టర్ సమీ మాట్లాడుతూ, అపోలో ఆసుప్రతుల డాక్టర్ మనీష్ వర్మ నేతృత్వంలోని కాలేయ మార్పిడి బృందంనకు, విశాఖపట్నంలో 30వ కాలేయ మార్పిడి పూర్తి అయ్యినందుకు అభినందనలు తెలిపారు అవయవ మార్పిడి బృందం ఇందులో డాక్టర్ మనీష్ వర్మ, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ సతీష్ బాబు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుమంత్ సింహ, డాక్టర్ సాయిబాబు, డాక్టర్ అచ్యుత్ రావు మరియు శ్రీమతి ఉషలు మా చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సిరెడ్డి కల అయిన బాధపడుతున్న చివరిదశ రోగులకు చేరుకోవడం, అవయవ మార్పిడి ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడము మరియు వారి జీవితాలకు ఒక వైవిద్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు

డాక్టర్ మనీష్ వర్మ ప్రకారం, కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చాలా క్లిష్టమైన ప్రక్రియ మరియు అలాంటివి 30 కాలేయ మార్పిడిలు చేయడం ఒక అద్భుతమని చెప్పవచ్చు. కానీ అపోలో ఆస్పత్రులు విశాఖపట్నం వద్ద అత్యంత అనుభవజ్ఞులైన కాలేయ మార్పిడి నిపుణులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలూ మరియు వైజ్ఞానిక సహాయ కలయికతో ఉన్నబృందం దీనిని సాధ్యం చేసింది. ఆసుపత్రిలో కాలేయ మార్పిడి కార్యక్రమం యొక్క అద్భుతమైన ఫలితాలు ప్రపంచంలోని చాలా ప్రసిద్ధి సంస్థలకు ధీటుగా వర్ణించగల ఒక ప్రమాణం.

అపోలో ఆసుపత్రుల బృందం దేశంలోనే కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలో ముందున్నారు. ఇది ప్రపంచంలో ఈ ప్రాంతంలో అతి పెద్ద కాలేయ మార్పిడి కార్యక్రమాన్ని కలిగివుంది. విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రులలో కాలేయ వ్యాధుల నియంత్రణకు మరియు కాలేయ మార్పిడులకు ఒక కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఇది ప్రపంచంలోని వుత్తమమైన కాలేయ కేంద్రాలతో సమానంగా వున్నది. ఈ కేంద్రం జీవించివున్న దాతల ద్వారా గాని లేక మెదడు చనిపోయి జీవచ్ఛవ స్థితిలో ఉన్న వారి నుండి గాని ప్రభుత్వ మరియు కుటుంబీకుల అనుమతితో అవయవ సేకరణలు చేసి కాలేయ మార్పిడిలు చేయుటలో నైపుణ్యత కలిగివుంది.

విజయవంతమైన రోగి ఫలితాలు - విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రిలోని కాలేయ మార్పిడి నిపుణుల అంకితమైన సాధన మరియు అద్భుత మౌలిక సదుపాయాలకు ఒక నిదర్శనం.

---

### ఉత్సవాల నిర్వహణ ద్వారా విద్యార్థులలో
# మేనేజ్‌మెంట్ నిపుణత పెంపు

- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ
- అట్టహాసంగా 'గీతం జెమ్' యువజనోత్సవం




సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా మేనేజ్ మెంట్ కోర్సులు అభ్యసిస్తున్న జాతీయ స్థాయి యువజనోత్సవం గీతం ఎక్సలెన్స్ మీట్ (జెమ్-2020) వందలాది మంది విద్యార్థుల సమక్షంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమైంది. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ఛీఫ్ ఇన్నోవేషన్ డైరక్టర్ డాక్టర్ క్రిష్, జెమ్ కన్వీనర్ డాక్టర్ పి.మంజుశ్రీ, జెమ్ సిఇఓ కె.బి.విహార్ వర్మ, కార్యదర్శి ఉమాజానకి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ యువతలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే ఉద్దేశ్యంతో గత 20 సంవత్సరాలుగా ఏటా క్రమం తప్పకుండా జెమ్ పేరిట యువజనోత్సవాన్ని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహిస్తోందని తెలిపారు. ఉత్సవాల నిర్వహణ ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, మేనేజ్‌మెంట్ నిపుణతను పెంచాలన్నది జెమ్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్పోరేట్ రంగంలో వస్తున్న మార్పులపై, స్టార్టప్ కంపెనీలపై మేనేజ్‌మెంట్ విద్యార్థులు అధ్యయనం చేయాలని సూచించారు.

కాగా ఈ ఏడాది జెమ్ కీలక నినాదంగా "ఇన్నోవేట్ -ఇంటిగ్రేట్-ఇన్‌విగరేట్ "ను ఉంచామని దీని ద్వారా యువతరం నూతన ఆలోచనల ద్వారా పరిశ్రమలతో అనుసంధానం అవుతూ ప్రగతి సాధించాలన్నది తమ ఉద్దేశ్యం అని ఇనిస్టిట్యూట్ డైరక్టర్ మరియు జెమ్ యువజనోత్సవ కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తెలిపారు.

రెండు రోజుల పాటు ఈ యువజనోత్సవానికి నగరంలోని వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్నివాల్‌లో విచిత్ర వేష ధారణతో, ఫేస్ పెయింటింగ్‌తో విద్యార్థులు సందడి చేశారు. జెమ్ యువజనోత్సవంలో భాగంగా మొదటి రోజున స్టాక్ మార్కెట్‌పై వర్క్ షాప్‌తో పాటు, స్మార్ట్ సిటీ ఛాలెంజ్, బెస్ట్ మేనేజర్ పోటీలు, స్టార్టప్ కాన్‌క్లేవ్‌లతో పాటు పబ్లిక్ స్పీకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు.








శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్. స్వాగత సత్కారాలు పలికిన వారిలో వైసీపీ శ్రేణులు, అభిమానులు భారీగా ఉన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com